నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

మంగళవారం | 26 మార్చి 2024 | పేజీలు 13




జగన్ సర్కార్‌పై విరుచుకుపడ్డ

# చంద్రబాబునాయుడు

**వైసీపీ ప్రభుత్వానికి భయపడవొద్దని ఉద్యోగస్థులకు భరోసా**

**కుప్పంలో కుప్పి గంతులతో జగన్ అభాసుపాలు**

**పోలీసులకు ఎవరూ భయపడవద్దు**

**నాతో సహా అందరూ బాధితులే.**

**రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ విక్రయాలు**

ప్రజాగళం' పర్యటనలో భాగంగా మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. ఉద్యోగులకు మళ్లీ పీఆర్సీ ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వానికి భయపడవొద్దని ఉద్యోగస్థులకు ఆయన సూచించారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముందుకు రాకుంటే ఉద్యోగస్థులే ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పోలీసులకు ఎవరూ భయపడవొద్దని అన్నారు.సోమవారంప్రజాగళం' పర్యటనలో భాగంగా కుప్పంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఉద్యోగులకు మళ్లీ పీఆర్సీ ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వానికి భయపడవొద్దని ఉద్యోగస్థులకు ఆయన సూచించారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముందుకు రాకుంటే ఉద్యోగస్థులే ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

కుప్పం,మేజర్‌న్యూస్

మిగతా 2లో



# అభి దాటికి అంకుల్ నిలిచేనా...!



**నారా లోకేష్ క్లాస్... తెలుగు తమ్ముళ్లు గప్ చిప్**

**ఇక బిజెపి పరిస్థితి దయనీయం... గుడ్డిలో మెల్లగా కాంగ్రెస్ ...**

**అదే బాటలో వామపక్షాలు... మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ రాజకీయ భవిష్యత్తు...?**

**అరణి శ్రీనివాసులకు చుక్కలు చూపిస్తామంటున్న**

**టిడిపి జనసేన బిజెపి పార్టీలోని కొంతమంది సీనియర్లు... తెలుగు తమ్ముళ్లు**

**త్వరలో మరింతమంది సీనియర్లు... తెలుగు తమ్ముళ్లు వైసీపీలోకి పలసలు**

**కంటతడి పెట్టిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ...**

**సుగుణమ్మకు బాసటగా నిలిచిన ఆమె వర్గీయులు...**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి దాటికి అంకుల్ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు నిలిచేనా...! అనే బాటలో తిరుపతి రాజకీయం అంతా అభి చుట్టే తిరుగుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి జనసేన బిజెపి మూడు పార్టీలు పొత్తు కలయికలో భాగంగా తిరుపతి టికెట్ జనసేన పార్టీ తరపన చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులకు తిరుపతి టికెట్ ఇస్తూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన విషయం అందరికీ విధితమే.

2లో..

## ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ కేంద్రం ఎంపిక

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**




అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

## తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీశ**




వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

## “టీడీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం”

**చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల సతీమణి ప్రతిమ**



గురజాల జగన్‌మోహన్ సతీమణి ప్రతిమ బొట్టు పెడుతున్న దృశ్యం

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ సతీమణి ప్రతిమ పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం చిత్తూరు మండలం తుమ్మింద, నాయన చెరువు, పెద్ద శెట్టి పల్లె, తొపాప్పతిపల్లి, గ్రామపంచాయతీలో చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి ప్రతిమ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రవేశపెట్ట బోయే సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులలో జిల్లా వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటిలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యా దీవెన కోసం సంవత్సరానికి 15000 రూపాయలు కల్పిస్తారని చెప్పారు.

2లో..

చంద్రగిరి నియోజకవర్గంలో..

# ఎన్నికల నియమావళి ఉల్లంఘన...




**తూతూ మంత్రంగా బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు...**

**సి. మల్లవరం గ్రామపంచాయతీలో స్పందించని అధికారులు**

**చంద్రగిరి మేజర్ న్యూస్**

ఎన్నికలు వస్తున్నాయి. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఎన్నికల కమిషన్ అధికారులకు చెబుతోంది. అయితే కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ఎన్నికల నియమావళిని అమలు చేయడం లేదు. కొన్ని గ్రామాల్లో ఎన్నికల నియమావళిని అమలు చేయడం లేదు. ఎన్నికల విధులను తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం సీమల్లవరం గ్రామపంచాయతీలో ఎన్నికల నియమావళిని అక్కడి అధికారులు లెక్కచేయడం లేదు. వివరాలు ఇలా ఉన్నాయి.చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గం అన్ని గ్రామాల్లో కూడా నిధులకు ఏర్పాటుచేసిన బెంచీలకు అతని పేరు ముద్రించుకున్నారు. ఒక్కొక్క పంచాయతీలో వంద బెంచీలు వరకు ఉన్నాయి. మేజర్ పంచాయతీలో అయితే చాలా ఎక్కువ బెంచీలు ఏర్పాటు చేశారు.

2లో..




# జగన్ సర్కార్‌పై విరుచుకుపడ్డ చంద్రబాబునాయుడు

పోలీసులకు ఎవరూ భయపడవొద్దని అన్నారు. ఇక ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తాను తీర్చుతానని చంద్రబాబు భరోసారి ఇచ్చారు. ఉద్యోగుల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, హక్కుల కోసం ఉద్యోగులు కృషి చేయాలన్నారు. 'ఉద్యోగస్థులారా.. ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం ముందుకు రండి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎవరి ఆస్తులకూ రక్షణ లేదన్నారు.రాష్ట్రంలో భూ మాఫియాపై ఒంటిమిట్ట, విశాఖ, తిరుపతి, పలమనేరు ఘటనలను ప్రస్తావించిన చంద్రబాబుఆన్ లైన్ విధానాన్ని వైసీపీ నేతలు అక్రమాలకు అనువుగా మలుచుకున్నారన్నారు.కుప్పంలో కుప్పి గంతులతో జగన్ అభాసుపాలు అయ్యారని ఏద్దేవ చేశారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక రూ.4 వేల పెన్షన్ మీ ఇంటికే వస్తాయన్నారు.ఈసారి కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీ ఇవ్వాలని మీరే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో అతి పెద్ద మెజారిటీ వచ్చేది కుప్పంలోనే.సైకిల్ కి తప్ప మరో పార్టీకి ఓటెయ్యడం తెలియని బంగారు కుప్పం మనదన్నారు. కుప్పంలో చిల్లర రాజకీయాల చేసి కుప్పి గంతులు వేసే వాళ్లకు ఇదే నా హెచ్చరిక. పోలీసులను అడ్డుపెట్టుకుని ఇన్నాళ్లూ ఆటలు ఆడారు. ఇక కోడ్ వచ్చింది...మీకూ పోలీసులు లేరు...మాకూ పోలీసులు లేరు. ఈసీ ఆదేశాల మేరకు అందరూ పనిచేయాల్సిందేనని సూచించారు.పుంగనూరు నుంచి ఓ దోపిడీదారు వస్తాడు. కప్పం కట్టించుకోడానికి కుప్పం వస్తాడు. ఆ దోపిడీదారుడు దోచిందంతా కక్కిస్తానని హెచ్చరించారు. వైసీపీ అక్రమాలు, దౌర్జన్యాలు, బాదుడే బాదుడును ప్రజలు భరించారు. అందరూ నష్టపోయారు. నాతో సహా అందరూ బాధితులయ్యారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అన్నారు.40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దారుణాలు ఎప్పుడూ చూడలేదు. కలిసికట్టుగా పోరాడి సైకోను తరిమికొట్టాలనే పొత్తు పెట్టుకున్నాం.ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిల వాలి అన్నదే నా అజెండా. 30 ఏళ్ల వెనక్కు నెట్టేసిన ఈ రాష్ట్రాన్ని గాడిలోపెట్టాలంటే కేంద్ర సహకారం అవసరం. రాబోయే రోజుల్లో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమే వస్తుంది. కేంద్రంలో 400 పైగా ఎంపీలు, రాష్ట్రంలో 160పైగా ఎమ్మెల్యేలు మనం గెలవాలి. 24 ఎంపీలు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయని జగన్ సర్కారుపై చంద్రబాబు మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి చిత్త శుద్ధితో పనిచేసి ఉంటే రాష్ట్రంలోకి డ్రగ్స్, గంజాయి వచ్చి



ఉండేవా? అని ప్రశ్నించారు. డ్రగ్స్‌ను ఈ విధంగా వదిలిపెడితే ఒక జనరేషన్ భవిష్యత్ నాశనం అవుతుందని విచారం వ్యక్తం చేశారు. చాలా మంది జీవితాలు నాశనం అయ్యే పరిస్థితులు చూడాల్సి వస్తుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఇలాగే కొనసాగితే జాతి మొత్తం నిర్వీర్యం అవుతుందని అన్నారు. " ల్లీ కొట్టులో గంజాయి దొరుకుతోంది. రాష్ట్రంలో కిల్లీ కొట్లలో కూడా గంజాయి దొరుకుతోంది. డ్రగ్స్ విచ్చల విడిగా అమ్ముతున్నారు. నాలుగేళ్లుగా గంజాయికి వ్యతిరేకంగా పోరాడు ఓతున్నాను. గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్ నుంచి డ్రగ్స్ వచ్చాయి. విజయవాడ అడ్రస్‌తో వచ్చాయి. వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులకు లింకులు ఉన్నాయని ఆ రోజే నేను చెప్పాను. చర్యలు తీసుకోలేదు కదా.. తెలుగుదేశం ఆఫీస్‌పైనే దాడి చేశారు. మావాళ్లను కొట్టారు. డీజీపీ అఫీస్‌కు కూతవేటు దూరంలోనే నేరాలు జరుగుతున్నాయి" అని చంద్రబాబు ఫైర్ అయ్యారు.

## "టీడీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం"



ప్రచారం నిర్వహిస్తున్న గురజాల ప్రతిమ

ఒక సంవత్సరానికి ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తారని, వయోవృద్ధులకు పెన్షన్ 4000 రూపాయలు ఇస్తారన్నారు. ప్రతి ఒక్క ఓటరు గురజాల జగన్మోహన్, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావులకు తమ అమూల్యమైన రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు శశికర్ బాబు, రఘు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు పార్లమెంటు క్రిస్టియన్స్ అధ్యక్షులు మేషక్, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి బావమరిది సతీష్, చిత్తూరు నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు, రాజేంద్ర, రామ్మూర్తి, కాశీనాథన్, అరుణ్, నాగరాజ్, పురుషోత్తం, మోహన్, చిలక, కాటంరాజు, జ్యోతినాథ్, దశరథన్, సికే రవి, పి చిన్నబ్బా, వెంకటేశులు, జనసేన నాయకులు, బాలకృష్ణ, మహిళలు అను, రేవతి లీలావతి, లతా, పుష్ప, తెలుగుదేశం నాయకులు, జనసేన, బీజెపి నాయకులు పాల్గొన్నారు. ద

## 'ప్రజాగళం'ను విజయవంతం చేయాలి

### మాజీ మంత్రి అమరనాథ రెడ్డి



**పలమనేరు,మేజర్‌న్యూస్** ఈ నెల 27న తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పలమనేరులో చేపడుతున్న ప్రజాగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సమావేశంలో పిలుపునిచ్చారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు స్థానిక జవిళి వీధి నందు రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని అన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గంలో..ఎన్నికల నియమావళి ఉల్లంఘన...

పంచాయతీలో ఏర్పాటు చేసిన భవనాలకు ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి పేరును కూడా ముద్రించారు. పలు గ్రామపంచాయతీలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పేరుకు వైట్ కలర్ చేశారు. అయితే తిరుపతి రూరల్ మండలం సిమల్లవరంలో తూతూ మంత్రంగా ఎన్నికల నియమావళిని అమలు చేస్తున్నారు. ఎమ్మెల్యే పేరు ఉన్న బెంచీలకు టేపును అతికించారు. మరికొన్ని చోట్ల టేపును కూడా అందించలేదు. టేపును అతికించినప్పటికీ ఎమ్మెల్యే పేరు స్పష్టంగా కనబడుతోంది. అలాగే స్మశానములో కర్మ క్రియలకు ఏర్పాటు చేసిన భవనమునకు నాలుగు పక్కల ఎమ్మెల్యే పేరు ఉన్నప్పటికీ తూతూ మంత్రంగా ముందర మాత్రం టేపును అతికించారు. మూడు పక్కల ఎమ్మెల్యే పేరు కనపడే విధంగా వదిలేశారు. పలు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఆస్తులకు వైకాపా జెండా రంగును తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు.

**త్వరలో తొలగిస్తాం.: ఎంపీడీవో రమేష్**

తిరుపతి రూరల్ మండలం సీమల్లవరం గ్రామపంచాయతీలో ఎన్నికల నియమావళి అమలు చేయడం లేదని ఎంపీడీవో రమేష్ దృష్టికి తీసుకువెళ్లగా, తాను సీమలవరం



గ్రామపంచాయతీ సందర్శించి చర్యలు తీసుకుంటానని చెప్పారు. వైసిపి జెండారంగు ఉన్న ప్రాంతాలను సందర్శించి రంగులు తొలగిస్తామని వివరణ ఇచ్చారు.

**ఇప్పటికే నాలుగు వేలు ఖర్చు చేశా :**
**కార్యదర్శి దుష్యంత రెడ్డి**

ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఇప్పటికే టేపు నాలుగు వేలకు కొనుగోలు చేసి బెంచీలకు అతికించడం జరిగిందని సి.మలవరం పంచాయతీ కార్యదర్శి దుష్యంత రెడ్డి తెలిపారు. రెండు రోజుల్లో వైట్ పెయింట్ చేస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

## తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**ఎన్నికల పక్రియలో అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి, ఎన్నికల అధికారి లక్ష్మీ షా, బి ఎల్ వోలు మాక్ పోలింగ్ పై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ, శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందనీ, అందరూ అధికారులు బాధ్యతగా వారి విధులపై పూర్తిస్థాయి అవగాహనతో అలాగే బిల్వోలు ప్రణాళిక బద్ధంగా విధులను నిర్వర్తించాలి అని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి నియోజకవర్గం స్కిట్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, భాస్కర పేట 95, 96, 97 పోలింగ్ కేంద్రాలు, ఊరందూరు లోని జడ్పీ హైస్కూల్ లో 45 వ పోలింగ్ కేంద్రంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రానున్న సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లును పూర్తి చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు తరలించే ఈ వీ ఎంలు, వీ వీ ప్యాట్ లు భద్రపరిచే స్ట్రాంగ్ రూములు, అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ భద్రత అంశం దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం భాస్కరపేట లో మున్సిపల్ హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన 95, 96, 97, ఊరందూరులోని 45 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు రాకుండా చూడాలని ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. బి ఎల్ వో లు పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రక్రియ పై పూర్తిగా అవగాహన కలిగి తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించేలా చూడాలని తెలిపారు. బిఎల్వో లు అందరూ మాక్ పోలింగ్ పై కూడా ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గ పోలింగ్ కేంద్రాలలో ఎండాకాలంను దృష్టిలో పెట్టుకొని ర్యాంపు, త్రాగునీటి వసతి, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఈ ఆర్ ఓ మరియు ఆర్డీఓ రవి శంకర్ రెడ్డి, తాశిల్దార్ జనార్దన్ రాజు, బి ఎల్ వో లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రాజకీయమంతా అభి చుట్టే

అయితే ఆరని శ్రీనివాసులకు తిరుపతి టికెట్ ఇవ్వడంపై అటు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆమె వర్గీయులు తెలుగు తమ్ముళ్లు ఇటు జనసేన సైనికులు మరోపక్క బిజెపి పార్టీ నేతలు ప్రతినిధులకు మింగుడు పడలేదు. వీరందరూ ఒక్కటై లోకల్ నాన్ లోకల్ అనే పదానికి అర్థం చెబుతూ ముందుకు తీసుకువచ్చారు. నాన్ లోకల్ అయినా ఆరని శ్రీనివాసులకు తిరుపతి టికెట్ ఇవ్వడం ఏమిటి అని టిడిపి పార్టీ పెద్దల ప్రోత్సాహం సహాయ సహకారాలతో సాక్షాత్ జనసైనికులే తిరుపతి నియోజకవర్గ పరిధిలోని ప్రధాన కూడాల్లో కటౌట్లు పెట్టి నాన్ లోకల్ ఆర్ అండ్ శ్రీనివాసులకు టికెట్ ఇవ్వవద్దని నిరసన వ్యక్తం చేశారు. లోకల్ వ్యక్తికి ఎవరికైనా టికెట్ ఇస్తే టిడిపి జనసేన బిజెపి మూడు పార్టీలు కలిసికట్టుగా పనిచేసి ఆ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామనీ ఆయా పార్టీల పెద్దలు దీమాలు వ్యక్తం చేశారు. మరోపక్క సాక్షాత్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మూడు పార్టీల పెద్దలను కలుపుకొని ఓ ప్రెస్ మీట్ పెట్టి ఆరని శ్రీనివాస లకు ప్రత్యక్షంగా పరోక్షంగా పనిచేయం అని ఘంటాపరంగా తేల్చివేశారు. దీంతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఓ అడుగు ముందుకేసి తిరుమల శ్రీవారి దర్శనార్థంలో భాగంగా తిరుమల కు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలుగు తమ్ముళ్లను పిలిపించి ఓ క్లాస్ పీకాడు. పొత్తుల విషయంలో తప్పనిసరిగా జనసేన పార్టీకి తిరుపతి టికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆమె వర్గీయులు తెలుగు తమ్ముళు గప్ చిప్ మంటూ నోరు మూసుకొని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కంటతడి పెట్టి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ఎదిరిస్తే రాజకీయ భవిష్యత్తు ఉండదని వారికి తేల్చి చెప్పేసినట్లు తెలుగు తమ్ముళ్ల నుండి వినిపిస్తున్న సమాచారం. దీంతో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆమె వర్గీయులు తెలుగు తమ్ముళ్లు మహిళా నేతలు తిరిగి రావాల్సిన దయనీయపరిస్థితి ఏర్పడింది. మరోపక్క కొంతమంది సీనియర్లు తెలుగు తమ్ముళ్లు అసలు ఇన్నేళ్లు టిడిపిని నమ్ముకొని అధికార పార్టీ నేతలు క్రింది స్థాయి కేడర్ పెట్టిన బాధలకు పోలీస్ కేసులకు భయపడకుండా పార్టీని భుజస్కందాలపై వేసుకొని మోస్తే నేడు జనసేన పార్టీకి టికెట్ ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా నారా చంద్రబాబు నాయుడు లోకేష్ అధిష్టాన పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే వైసీపీ పార్టీలో నుంచి జనసేన పార్టీలో కి వచ్చిన వారం రోజుల్లోనే చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులకు జనసేన పార్టీ తరఫున తిరుపతి టికెట్ ఇవ్వడం ఏమిటని పవన్ కళ్యాణ్ పార్టీ అధిష్టానంపై జనసైనికులు గుర్రుమన్నారు. ఇన్నేళ్లు పార్టీకి కష్టపడ్డ తమలో ఎవరికో ఒకరికైనా టికెట్ వస్తుందేమోనని ఎంతో ఆశతో ఎదురు చూశారు. అంతేకాకుండా తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తిరుపతిలో నిలుస్తారని అఖండ మెజార్టీతో గెలుపొంది తమ కష్టాలు ఆశలు తీరుస్తారని అధికార పార్టీకి చుక్కలు చూపిస్తారని ఎంతో ఆశతో ఎదురు చూశారు. వారి ఆశలు నిరాశలయ్యాయి. చివరికి ఏం చేయాలో తోచక దిక్కుతోచనీ పరిస్థితులో నేటికీ ఉన్నట్లు జనసైనికుల నుంచి వినిపిస్తున్న మాటలు. మరోపక్క బిజెపి పరిస్థితి దయనీయం. ఇక కాంగ్రెస్ పరిస్థితి వస్తే గుడ్డిలో మెల్లగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈసారి కాంగ్రెస్ పార్టీ వామపక్షాల పొత్తుతో తిరుపతి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో తిరుపతి కాంగ్రెస్ టికెట్ వామపక్షాలకే వస్తుందని సంకేతాలు కూడా లేకపోలేదు. ఆరని శ్రీనివాసులకు టికెట్ ఇచ్చిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆమె వర్గీయుల రాజకీయ భవిష్యత్తు శూన్యమనే చెప్పవచ్చు. దీంతో టీడీపీలోని కొంతమంది సీనియర్లు తెలుగు తమ్ముళ్లు త్వరలో వైసిపి పార్టీ లోకి వలసలు వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా క్రింది క్యాడర్ లోని కొంతమంది తెలుగు తమ్ముళ్లు ఇప్పటికే వైసీపీ పార్టీలోకి చేరుతున్నారు. త్వరలో టిడిపిలోని సీనియర్లు తెలుగు తమ్ముళ్లు మహిళా నేతలు కార్యకర్తలు ఊహించని రీతిలో వైసీపీ పార్టీలోకి చేరే అవకాశాలు ఉన్నట్లు టిడిపి పార్టీలోని తెలుగు తమ్ముళ్ల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. అదే బాటలో కొంతమంది జనసైనికులు కూడా వైసిపి కండువా కప్పుకునేందుకు తహతహలాడుతున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అబినయ రెడ్డి ఆరని శ్రీనివాసులు భూమన అభినయ రెడ్డి సాక్షాత్ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న నేపథ్యంలో ఓ విలేఖరి అడిగిన ప్రశ్న కు సమాధానంగా త్వరలో ఆ మూడు పార్టీలోని సీనియర్లు తెలుగు తమ్ముళ్లు జనసైనికులు ఎంతమంది వైసిపిలో చేరేందుకు వస్తారో మీరే చూస్తారు కదా అని చెప్పడం విశేషం. గత ఐదేళ్లు అధికార పార్టీ పెద్దలపై వచ్చిన విమర్శలకు ప్రతి విమర్శలు చేస్తూ పోలీస్ కేసుల్లో ముద్దాయిలుగా నిలబడి జైళ్ళ కు వెళ్లి కష్ట నష్టాలకు ఓర్చి నిలబడిన టిడిపిలో నీ సీనియర్లు తెలుగు తమ్ముళ్లు జనసేన పార్టీలోని జనసైనికులు అదేవిధంగా బిజెపి పార్టీలోని నేతల కార్యకర్తల భవిష్యత్తు ఇక ఏ విధంగా ఉంటుందోనని వారిలో వారు మదన పడుతున్నారు. చివరిగా 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో వారి భవిష్యత్తు ముడిపడి ఉందన్న విషయం ఆ మూడు పార్టీల లోని పెద్దలు సీనియర్లు తెలుగు తమ్ముళ్లు జనసైనికులు గుసగుసలాడుకోవడం కొసమెరుపు.

# ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



మాట్లాడుతున్న డాక్టర్.ఆర్.వి.కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:**శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం శ్రీపద్మావతి ఒ.పి.డి బ్లాక్లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ఘనంగా నిర్వహించి క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ ఉపకుల పతి డాక్టర్. ఆర్. వి. కుమార్,డీన్మెడి సిన్ విభగాదిపతి డాక్టర్. అల్లాడి మోహన్, ఎస్పిఎంసిడబ్ల్యూ ప్రిన్సిపాల్ డాక్టర్. ఉషా కలావత్, కమ్యూనిటీ మెడిసిన్ డాక్టర్. నాగరాజ, మైక్రో బయాలజీ డాక్టర్.వెంకట రమణ, టి.బి,ఆర్.డి డాక్టర్.చైతన్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్విమ్స్ ఉపకులపతి డా.ఆర్ .వి. కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒకరి నుం డి ఒకరికి వ్యాపించే అంటు వ్యాధిఅని క్షయ వ్యాధి "జాతీయ క్షయ నిర్మూలన కారక్రమం" ద్వారా రోగనిర్ధారణ, టి.బి మందులు ఉచితంగా ప్రజలకు అం ద జేస్తున్నామని తెలిపారు. క్షయవ్యాధి నిర్మూలన ప్రజలందరి సామాజిక బాధ్యత అన్నారు. క్షయ వ్యాధి శరీరంలోని అన్ని అవయ వాలకు వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి నిర్ధారణకు ప్రభుత్వ సహకారంతో స్విమ్స్ లో ఎన్టిఈపి ద్వారా ఉచితంగా వ్యాధి నిర్ధారించి డాట్స్ పద్దతిలో రోగుల కు ఉచితంగా మందులను అందజే య డం జరుగుతుందన్నారు. ప్రపంచంలో క్ష య వ్యాధి తో బాధపడే రోగులు అధిక ం గా మనదే శంలో ఉన్నారని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా మందులను వేసుకో వడం ద్వారా వ్యాధిని నిరోధించవచ్చునని తెలియజేశారు. టి.బిఅనేదిమందులతో తగ్గుతుందిఅని, కొన్నిసార్లు ఈటి.బి వ్యాధి కొన్ని సార్లు ఊపిరితిత్తులను తినే యడం జరుగుతుందన్నారు.ఆలా గుర్తించిన తరువాత శాస్త్ర చికిత్స ద్వారా చేయ డం జరుగుతుంది. 2025 సం? దేశంలో పూర్తిగా క్షయవ్యాధి నిర్మూలించాలని ప్ర భుత్వం కంకణం కట్టుకున్నదనీ చెప్పారు. అవును మనం క్షయ వ్యాధి అంతం చే యవచ్చు కావున ప్రజలందరూ దీనికి సహకరించాలని ఆశాభావం వ్యక్తం చేశా రు. స్విమ్స్ డీన్ మెడిసిన్ విభాగాధిపతి డా.అల్లాడి మోహన్ మాట్లాడుతూ 18 82వ సంవత్సరం మార్చి 24న డా. రా బర్ట్ కాక్ టిబి కలుగజేసే సూక్ష్మక్రిమి ఉనికిని తెలియజేసిన సందర్భాని పురస్కరి ంచుకొని మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంగా 1982 నుంచి జరు పుకుంటున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్ధా రణకు గతంలో 8-12 వారాలు పట్టేదని ప్రస్తుతం కేవలం 90 నిమిషాలలో టి.బి. వ్యాధి నిర్ధారించే అత్యంత ఆధునిక రోగ నిర్ధారణ ప్రక్రియ స్విమ్స్ అందుబాటులో ఉందని రోగులకు అత్యుత్తమైన నాణ్య మైన మందులు ఉచితంగా స్విమ్స్ లో అ ందిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి వున్న వారు దగ్గిన, తుమ్మిన గాలి ద్వారా వేరే వారికి వ్యాప్తి చెందుతుందని తద్వార ఇత రులకు కూడా క్షయ వ్యాధి వచ్చే ప్రమా దం వుందని అందువల్ల క్షయ వ్యాధి వున్నవారు తగిన జాగ్రత్తలు పాటించి త్వరగా పరీక్షలు చేసుకొని మందులు వాడటం ద్వారా టిబి వ్యాధి పూర్తిగా నయం చేసుకోవచ్చున్నారు. శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా ఉషా కళావత్ మాట్లాడుతూ ఈ క్షయ వ్యాధితో జరిపే పోరాటంలో వైద్య విద్యార్థినులు, వైద్యులు ,వైద్యేతర సిబ్బంది అందరూ చేతులు కలపాలనికోరారు. డాక్టర్.నాగరాజ, డాక్టర్. రమణ, డాక్టర్. చైతన్య టి.బి వ్యాదిని నిర్మూలించడానికి తీసుకోవలసిన సూచనలు, సలహాలు, జాగ్రత్తలు గురించి రోగులకు వివరించారు.

గత 15 సంల కాల ంగా ప్రభుత్వం తరుపున స్విమ్స్ డాట్ సె ంటర్ లో టిబి వ్యాధిగ్రస్థులకు ఉచితంగా మందులను అందజేస్తున్న మహేశ్వరి, వా ణి లకు స్విమ్స్ డైరెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్. నాగరాజ, టి. బి. ఆర్. డి విభాగం డాక్టర్. చైతన్య, మెడిసిన్ విభాగం వైద్యులు డా. భార్గవ్, డా. హరికృష్ణ, డా. సమీరజ, డా. మనో లాస్య, డా.రమ, డా.మానస, డా. సాయిరాం, మెడిసిన్ విభాగపు వైద్యులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, పేషంట్లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు 100 ఫ్యాన్లు విరాళం



ఫ్యాన్లను అందచేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు తిరుపతి వాస్తవ్యులు రాయలసీమ ఏజెన్సీ అధినేత ఉషా దేవస్థానమునకు సుమారు ఒక్క లక్ష యాభై వేలు విలువగల 100 ఫ్యాన్లు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం అధికారులు సమక్షంలో దేవస్థానానికి విరాళం అందించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవికాలంలో భక్తులు కోసం రాయలసీమ ఏజెన్సీ అధినేత ఉషా గారు 100 ఫ్యాన్లు విరాళంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియ జేశారు. అదేవిధంగా దాత కుటుంబ సభ్యులందరికీ అందరికి కూడా తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. అనంతరం దాతలకి ధర్మకర్తల మండలి అధ్యక్షులు స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఏకాంబరం, ఎలక్ట్రికల్ ఏఈ మురళి, సుదర్శన్ రెడ్డి, పట్టణ ప్రముఖులు కొండూరు నరసింహులు (నంద), కొల్లూరు హరినాథ్ నాయుడు, సుధీర్, సునీల్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామంలో బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఎదురు దెబ్బ



బొజ్జల రిషితారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్న్యూస్:** అమ్మపాలెం గ్రామం నుంచి టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు ఈ రోజు కందాటి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బొజ్జల బృందమ్మ మరియు బొజ్జల రిషితారెడ్డి తులసి రామి రెడ్డి సమక్షంలో అమ్మపల్లెం గ్రామ నికి చెందిన వైసీపీ నాయకులు 30 కుటు ంబాలు టీడీపీలో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వా నించిన బొజ్జల బృందమ్మ సొంత గ్రామము నుండి వైసిపి కార్యకర్తలు టిడిపిలోకి తరలిపోతున్నారు.

## వైభవంగా హెూలీ పండుగ

**కార్వేటి నగరం, మేజర్న్యూస్:** కార్వేటనగరం మండలంలో కేంద్రంలో ఉన్న రాజస్థాన్ చెందిన మార్వాడీస్ ఉదయం హెూలీ సందర్భంగా రంగులతో పూసుకొని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. యువకులు చిన్నారులు కూడా రంగులు పూసుకొని పండుకు జరుపుకున్నారు.



హెూళీ జరుపుకుంటున్న యువకులు

# రాజకీయ నాయకులు ఉన్న బుక్లెట్లను ఎవ్వరూ పంచడం లేదు

### ఈనాడు, ఈటీవీలో గంటారావంలో ప్రచురణ అయిన వార్త పూర్తిగా అవాస్తవం కాణిపాక ఆలయ ఈవో వెంకటేశు

**ఐరాల, మేజర్న్యూస్:**కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో రాజకీయ నాయకులు ఉన్న బుక్లెట్లు గాని కరపత్రాలు గాని ఎవ్వరు పంపిణీ చేయడం లేదని కాణిపాక ఆలయ ఈవో ఎ. వెంకటేశు స్పష్టం చేశారు. ఇదే విషయమై ఆదివారం 12 గంటలకు ఈనాడు ఈ టీవీలో ఘంటారావంలో కాణిపాక ఆలయంలో రాజకీయ నాయకులు ఉన్న బుక్లెట్లను భక్తులకు పంపిణీ చేస్తున్నట్లు వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తము దీనిని పూర్తిగా ఖండిస్తున్నట్లు ఈవో ఎ. వెంకటేశు పేర్కొన్నారు. ఎన్నికల ఉల్లంగించి రాజకీయానాయకుల ఫొటోలు ఉన్న బుక్ లైట్లు,కరపత్రాలు వంటివి భక్తులు కు పంచలేదన్నారు. ఈ స ందర్భంగా ఆలయ ఈవో ఎ. వెంకటేశు విలేకరులతో మాట్లాడుతూ స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ఈఓ అయిన నేను రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి వచ్చాఓను, కాబట్టి ఎన్నికల కోడ్ నియమావళి నిబంధనలు పూర్తి స్థాయిలో అవగాహన ఉందన్నారు. ఈనెల 16 శనివారం సాయంత్రం మూడు గంటలకు ఎన్నికల కమిషనర్ ఎన్నికల షెడ్యూల్ రాగానే, వెంటనే స్వామి వారి ఆలయ పరిసరాలలో కార్యాలయాలలో రాజకీయ నాయకుల ఫోటోలను వారి ఫోటోలతో ముద్రించిన పత్రికలను,హెూర్డింగులు, గోడ పత్రికలు అన్నింటిని తొలగించినట్లు వివరించారు. దీనిపై రాజకీయ నాయకులు సంబంధించిన కరపత్రాలు తదితర పత్రాలు ఎలాంటి ఉన్నా కార్యాలయాలు ఉంచరాదనేసి ఆలయ అధికారులకు,కార్యాలయ సిబ్బందికి రాతపూర్వకంగా తెలియచేసి తగు చర్యలు తీసుకున్నానని తెలియజేశారు. దీనిపై ఈరోజు అనగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ఈనాడు విలేఖరి నరసింహులు అనే అతను ఉదయం 9 గంటలకు డొనేషన్ కౌంటర్ వద్ద ఎవరూ లేని సమయంలో అందులోకి వెళ్లి 2022 ఆలయ మహా కుంభాభిషేకం సంబంధించిన బుక్ లెట్, పక్కన ఉన్న ఆరాధన పుస్తకమును తీసుకొని వాటి ఫోటోలు తీసుకొని ఈనాడు ఈ టీవీలో 12 గంటలకు ప్రచరణ అయ్యే ఘంటారావంలో వివరాలు అందించి ప్రచారం చేశారు. ఇది పూర్తిగా అవాస్తవము. విషయం తెలియగానే ఉదయం 10 గంటలకు డొనేషన్ కౌంటర్ వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న నాగజ్యోతిని విచారించగా 2022 ఆలయ మహా కుంభాభిషేకం సంబంధించిన బుక్లెట్, ఆరాధన పుస్తకం చదువుకునే దానినని అవి కింద పడి ఉంటే దాని పైన తీసి టేబుల్ పైన పెట్టానన్నారు .

అంతే తప్ప ఇక్కడ ఏ పత్రికలు లేవని ఆమె తెలిపారు. అలాగే ఇక్కడ భక్తులకి ఎలాంటి బుక్లెట్లు గాని పుస్త కములు పంపిణీ చేయడం లేదని తెలియజేశారు. డొనేషన్ కౌం టర్ వదిలి ఎక్కడికి వెళ్ళావు అని ప్రశ్నించగా తెలిసినవారు వస్తే దర్శనార్థం లోపల వాళ్ళని వదిలిపెట్టడానికి వెళ్లానని తెలిపా రన్నారు ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేలా ఈనాడు ఈటీవీలో ప్రచు రణ చేసిన విలేకరిపై తగు చర్యలు తీసుకోవాలని యాజ మాన్యంను కోరుతున్నట్లు ఆలయ ఈవో ఎ. వెంకటేశు తెలిపారు.

## మైనేరమ్మ ఆలయంలో సత్యనారాయణ పూజ



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** కార్వేటి నగరం మండలం డిఎం పురం పంచాయతీలో ఉన్న పాత దేరా కండిగా గ్రామం సమీపంలో ఉన్న నైనే రమ్మ గుంట ఆవరణ ఉన్న ప్రధమ పుష్కర సంప్రోక్షణ భాగ ంగా ఉదయం ఆలయంలో అభిషే కం ప్రత్యేక పూజలు నిర్వహించి, గణపతి పూజ, సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ వ్రతం లో పాల్గొన్న దంపతులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, సాయంత్రం హరికథా కా లక్షేపాన్ని గ్రామ స్తులు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండ మల్లేశ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:**మండల ంలోని మాంబేడు పంచా యతీ పరిధిలోని అరుణ గిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూ జాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కబ్జాదారుల నుండి చెరువును కాపాడాలి



జెసిబిలతో పనులు చేయిస్తున్న ఆక్రమణదారులు

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:**కబ్జాదారుల నుండి మంచినీళ్ల కుంట చెరువును కాపాడాలని మండలంలోని జక్కిదన గ్రామస్తులు కోరారు. జక్కిదొన పరిధిలోని మంచినీళ్ల కుంట చెరువు ను కొంతమంది ఆక్రమించుకోవడానికి జెసిబి లతో పనులు చేస్తున్నారని సోమవారం వెదురుకుప్పం రెవెన్యూ అధికారులకు సమాచారాన్ని అందించారు. ఇదే రీతిలో రైతులు పనులను అడుకున్నట్లు వారు తెలిపారు. చెరువులను పరిరక్షించి గ్రామస్తులను ఆదుకోవాలని పరువు కోరుతున్నారు.

## డిఎంపురం పంచాయతీలో మీఇంటికి మీథామస్

**కార్వేటినగరం, మేజర్న్యూస్:**కార్వేటి నగరం మండలం బియ్యం పురం పంచాయతీలో తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి. ఎం థామస్ గెలుపు కోసం మండల పరిధిలోని డిఎం పురం పంచాయతీ కొత్త దేరా కండ్రిగ గ్రామంలో ప్రచార రథంతో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి రాబోయే ఎన్నికల్లో డాక్టర్ థామస్కు ఓటు వేయాలని కోరారు... కార్యక్రమంలో నిధి యోన, రాజా, సుమన్, డీఎం పురం శివరాజు కొత్త దేరాకండిగా వెంకటేష్ మరియు యువకులు మహిళలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

# వైసీపీకి షాక్ ఇచ్చిన మెట్టకూరు,కలిమిలి



మాట్లాడుతున్న నాయకులు

**వెంకటగిరి మేజర్ న్యూస్ ...**వైసీపీ సీనియర్ నేత కలిమిలి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో భారీగా పాల్గొన్న నియోజకవర్గంలోని ఆరు మండలాలు వైసీపీ నేతలు, ప్రజలు. వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వ్యతిరేక వర్గంతో భారీ సమావేశం ఏర్పాటు చేసిన వైసీపీ నేత మెట్టుకూరు దనుంజయ రెడ్డి.పట్టణంలో బైక్ ర్యాలీ కూడా నిర్వహిం చారు.ఈ సందర్బంగా మె ట్టకూరు మాట్లాడుతూ రాబోయే అసంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్ధి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పై రెబల్ అభ్యర్ధి గా బరిలో ఉంటా అని తెలియజేసారు.వైసీపీ పార్టీలో కష్టపడ్డవారికి గుర్తింపు లేదు అని అ న్నారు.అనుభవం లేని వారికి ఎమ్మెల్యే అభ్యర్ధి సీటు కేటాయించారు అని తెలి పారు.మూడు పార్టీలో మారి వైసీపీ లోకి వచ్చిన వ్యక్తి నేదురు మల్లి .పార్టీకోసమో, జగన్మోహన్ రెడ్డి పై అబి. మానంతోనో వైసీపీలోకి రాలదు నేదురుమల్లి తన ఉనికి చాటుకోవడం కోసం వైసీపీలోకి వచ్చాడు కలిమిలి రా ంప్రసాద్ రెడ్డి.కరెక్టుగా 25మంది కౌన్సిలర్ల పేర్లు చేప్ప లేడు నేదు రుమల్లి రాంకుమార్ రెడ్డి అని ఏద్దేవా చేసా రు. నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం తెలియదు. ప్రెస్మీట్ పెట్టి ఎగతాళి చేయడం తెలుసు నేదురుమల్లికి అని ఆగ్రహం వ్యక్తం చేసారు. సమ న్వయకర్త అంటే అందరిని కలుపుకొని సమన్వయంతో పని చేయాలి అని అన్నారు.సమన్వయం అంటే 400 రోజుల్లో 200 ప్రెస్మీట్ లు పెట్టడమా అని ప్రశ్నించారు. వెం కటగిరి నియోజకవర్గానికి నువ్వు వచ్చాక ఒక్క పని చే శావా ?ప్రెస్మీట్ లు పెట్టి వ్యంగంగా మాట్లాడటం తప్ప సమన్వయం చేశావా అని అన్నారు.నేను వెంకటగిరి పరి శీలకుడిగా మున్సిపల్, తిరుపతి ఉప ఎన్నికలో పని చే శాను.నువ్వు ఒక్క ఎలక్షన్ అయినా చేశావా అని ప్ర శ్నించారు.దివంగత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, మాజీమంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి మంచి నేతలు అని అన్నారు.వెంకటగిరి నియోజవర్గానికి వాళ్ళు చాలా చేశారు.నువ్వు ఏమి చేశావో చెప్పగలవా,వెంకటగిరిలో మీ నాన్న విగ్రహం పెట్టావు.విగ్రహం పెట్టక ముందు ఆ స్థలం గవర్నమెంట్ ఆస్తి, పెట్టిన తరువాత ప్రయివేటు ఆస్తి ఎలా అయ్యింది అని అడిగారు.వెంకటగిరిలో పేదల ఇళ్లస్థలాలు ఇవ్వకుండా వాళ్ళ కడుపులు కొట్టావు. నియోజకవర్గంలో నాయకులను,ప్రజా ప్రతినిధులను ఏరోజైనా సమన్వయం చేశావా అని అన్నారు.మమ్మల్ని చడ్డీ గ్యాంగ్ అంటున్నావు నువ్వు చడ్డీలు వేసుకుంటావేమో నేను పంచ కట్టుకుంటాను అని అన్నారు.మండలాలను నువ్వు నాశనం చేశావు అవినీతి గురించి నువ్వు మాట్లాడే నువ్వు మా మూళ్ల తీసుకోవడం లేదా అని సవాలు విసి రారు.మీరందరూ ఆశీర్వదిస్తే వెంకటగిరినియోజకవర్గంలో ముందుకుపోతాను అని తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి చక్రస్థానం


స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

**ఎస్ఆర్పురం, మేజర్న్యూస్:**ఎస్ఆర్ పురం మండలం మంగుంట గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం నుండి తొమ్మిది రోజుల పాటు లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు లను నిర్వహించి చివరి రోజైన సోమవారం చక్రస్థానం తో ముగిశాయని ఆలయ ధర్మకర్త జెడ్పిటిసి ప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం సుప్రభాతం అభిషేకం మహా మంగళహారతి అలాగే కలశారాధన అంకురార్పణం యాగశాల ప్రవేశం ఆరాధన గణపతి పూజ రక్షాబంధన వాసుదేవ పుణ్యావాచనము కలశస్థాపన వాస్తు పూజ వాస్తు హోమం బలిహరణం మంగళ హారతి తీర్థప్రసాద వినియోగం ఆలయ అర్చకులు వెంకటాచలపతి ఆచార్యులు పరిసర ప్రాంతం భక్తులు ప్రజలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త రమణ ప్రసాద్ రెడ్డి, పిల్లిగుండ్ల పల్లి గ్రామానికి చెందిన గుణశేఖర్ నాయుడు కుమారుడు మోహనప్రసాద్, జలజ, గిరిబాబు, హిమబిందు, జయప్రద, హరిబాబు పుత్తూరు చెందిన మోహన రెడ్డి వారి బంధు మిత్రులు భక్తులు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ కేంద్రం ఎంపిక

### జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:**2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అనంతరం ఈవీఎంల భద్రత కు స్ట్రాంగ్ రూమ్,రిసెప్షన్ కేంద్రం ఏర్పాటుకు సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ కలిసి శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ను పరిశీలించారు.ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, చిత్తూరు పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి పోలింగ్ అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాల్ ఏర్పాటు కు కళాశాల కు సంబంధించిన మ్యాపులను, కళాశాల విస్తీర్ణం పరిశీలించేందుకు విస్తృతంగా కలియతిరిగి పరిశీలించారు. ఇందులో భాగంగా వాహనాల పార్కింగ్ ఏర్పాటు కు అధికారులతో చర్చించారు. కాలేజీకి సంబంధించిన పూర్తి సమాచారంతో తయారు చేసిన మ్యాపులను పరిశీలి ంచారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు,డిఆర్ఓ బి పుల్లయ్య, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, సర్వే,రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

## తిరుమలలో హెూలీ వేడుకలు


తిరుమలలో హెూలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

**తిరుమల,మేజర్ న్యూస్ :**ప్రతి ఏడాది ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు హెూలీ పండుగను జరుపుకుంటారు. హెూలీ పండుగను హెూలికా పూర్ణిమ అని కూడా పిలుస్తారు. రంగుల పండుగ అయితే హెూలీ అంటే.. అందరికీ ఇష్టమే. అన్ని వర్గాల వారు ఈ పండుగ జరుపుకుంటారు. చిన్న, పెద్దా తేడా లేకుండా... అంతా కలిసి హెూలీ సంబరాల్లో మునిగితేలారు. తిరుమలలో ఎక్కడ చూసినా హెూలీ సంబరాలే కనిపిస్తున్నాయి. ఉదయం నుంచే రంగులతో వీధుల్లోకి వచ్చేశారు ప్రజలు. స్నేహితులు, బంధువులపై రంగులు చల్లుకుంటూ... తెగ ఎంజాయ్ చేసేస్తున్నారు. రాజకీయ నేతలు కూడా తామేమీ తక్కువ కాందంటూ హెూలీ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. రంగుల్లో మునిగి తేలుతున్నారు.

## బిఎస్ఎఫ్ బలగాలతో ఎస్పీ హెూలీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విధుల నిమిత్తం జిల్లాకు విచ్చేసిన బిఎస్ఎఫ్ బలగాలను తమ పోలీస్ కుటుంబ సభ్యులుగా భావించి సోమ వారం పోలీస్ మైదానంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలను పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ విధుల నిమిత్తం మన జిల్లాలో ఉంటున్న బిఎస్ఎఫ్ బలగాలలో ఆత్మస్థైర్యాన్ని నింపాలనే ముఖ్య ఉద్దేశంతో వారితో కలిసి హెూలీ పండుగను కోలాహ లంగా జరుపుకున్నామన్నారు. అదేవిధంగా వారిని సమన్వయపరచుకుంటూ సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహిస్తామన్నారు. అనంతరం బిఎస్ఎఫ్ బలగాలకు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మిఠాయిలను పంచిపెట్టారు. బిఎస్ఎఫ్ కమాండెంట్ మురళి, అసిస్టెంట్ కమాండెంట్లు సంజీవ్, గౌరీ శంకర్, డీఎస్పీలు ఎస్ బి భా స్కర్ రెడ్డి, ఎస్బి, తిరుపతి సురేంద్ర రెడ్డి, ఏఆర్ రవీంద్రా రెడ్డి, సీఐలు, ఎస్ఐలు, పోలీస్సిబ్బంది,బిఎస్ఎఫ్ బలగా లు పాల్గొన్నారు.


హెూలీ వేడుకల్లో పాల్గొన్న బిఎస్ఎఫ్ బలగాలు

### ఎన్ ఎస్ యులో

## ట్రెండ్స్ అండ్ టెక్నాలజీస్ రిలేటెడ్ టు సాన్స్కిట్ సదస్సు


బ్రౌచర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:**జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో ట్రెండ్స్ అండ్ టెక్నాలజీస్ రిలేటెడ్ టు సాన్స్కిట్ అండ్ కంప్యూటర్ సైన్స్ అనే అంశంపై నేషనల్ సదస్సు సోమవారం రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు ఐ.ఐ.ఐ.టి. డి.ఎమ్ డైరెక్టర్ ప్రొ.డి.వి.ఎల్.ఎన్.సోమయాజులు హజరుకాగా వైస్–చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి కాన్ఫరెన్స్ ను ప్రారంభించారు. ప్రొ.సోమయాజులు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక కాలంలో సాంకేతికంగా చాలా అభివృద్ధి చెందినదని, టెక్నాలజీ ద్వారా ఆధునిక సమాజంలో అనేక మార్పులు వృద్ధి తీసుకురావచ్చని తెలియజేశారు. ప్రస్తుతకాలంలో భారతీయ జ్ఞాన పరంపర ద్వారా ప్రాచీన సంస్కృతం, కంప్యూటర్ సైన్స్కు సంబంధించిన ట్రెండ్స్ టెక్నాలజీస్ అనే అంశాన్ని వివరించారు. ఈ సదస్సు ప్రధాన లక్ష్యం ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక ఆవిష్కరణలు, అభివృద్ధిలతో కలపడంన్నారు. కంప్యూటర్ సైన్స్ లో సంస్కృత భాషాశాస్త్రం, సహజ భాషా ప్రాసెసింగ్, సంస్కృత అధ్యయనాలకు గణన విధానాలు, డిజిటల్ సంస్కృత లైబ్రరీలు, ఆర్కైవ్స్, సంస్కృతం, కృత్రిమ మేధస్సు, విద్యా ఆవిష్కరణలు, పరిశ్రమ దృక్పథాలు తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సమకాలీన సాంకేతిక పురోగతికి చోదక శక్తి అయిన దాని లోతైన భాషా నిర్మాణం కంప్యూటర్ సైన్స్కు ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రపంచంలోని పురాతన భాషలలో ఒకటైన సంస్కృతం మధ్య సంక్లిష్టమైన పరస్పర చర్యను అన్వేషించడం కూడా ఈ సమావేశం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ సదస్సు ద్వారా సంస్కృతం, కంప్యూటర్ సైన్స్ మధ్య సమన్వయాలను పరిశోధించడానికి దేశవ్యాప్తంగా ఉన్న పండితులు, పరిశోధకులు, భాషావేత్తలు, సాంకేతిక నిపుణులు ఔత్సాహి కులను ఒకచోట చేర్చి తద్వార శాస్త్రజ్ఞానాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆప్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్.లత, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొ. ఎన్.దక్షిణా మూర్తి శర్మ పాల్గొన్నారు. ఈ సదస్సుకు కన్వీనర్గా ప్రొ.బి. చంద్రశేఖరం వ్యవహరించగా, అడిషనల్ కన్వీనర్ గా ప్రొ.జి.శ్రీధర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విభాగంలోని అధ్యాపకులు డా.ఎమ్.మేరీ సుజాత, డా.జి.నాగలక్ష్మి, డా.జి.ప్రసన్న, ఇతర విభాగంలోని అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

# కళ్యాణ కట్టలో ఖాళీగా ఉన్న నాయి బ్రాహ్మణుల పోస్టులను వెంటనే భర్తీ చేయండి

### టిటిడి యాజమాన్యానికి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షుడు సిబ్యాల సుధాకర్ విజ్ఞప్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్న్యూస్:**టీటీడీ కళ్యాణ కట్టలో ఖాళీగా ఉన్న 554 నాయి బ్రాహ్మణ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర్ టిటిడి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు ప్రతిరోజు లక్షల్లో వస్తున్నారని తెలిపారు. అందులో ఎక్కువ శాతం మంది భక్తులు శ్రీవారి మొక్కులు తీర్చుకుంటూ తలనీలాలు సమర్పిస్తున్న విషయం అందరికీ విధితమే అన్నారు. అయితే తలనీలాలు తీసేందుకు తగిన నాయి బ్రాహ్మణులు కళ్యాణ కట్టలు లేనందువల్ల ప్రస్తుతం శ్రీవారి సేవలో ఉన్న నాయి బ్రాహ్మణులు తలనీలాలు తీయడంలో నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 వ సంవత్సరంలో అప్పటి శ్రీవారి భక్తులు కనుగుణంగా కళ్యాణ కట్టలో శ్రీవారి సేవ పేరుతో 11 50 మందిని నియమించడం జరిగింది అన్నారు.

అయితే అప్పటినుండి నేటి వరకు నాయి బ్రాహ్మణుల సంఖ్యను పెంచలేదని శ్రీవారి భక్తుల మాత్రం రోజురోజుకు పెరుగుతున్న విషయం ఓసారి టీటీడీ యాజమాన్యం గుర్తించుకోవాలన్నారు. ఇందులో భాగంగా కళ్యాణకట్టలో ఖాళీగా ఉన్న 554 నాయి బ్రాహ్మణుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే నాయి బ్రా హ్మణులకు టీటీడీలో బోర్డు మెంబర్ పోస్టులతో పాటు ఎమ్మెల్సీ పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ కింద ఐదు లక్షల నుంచి ఆరు లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు.

నామినేటెడ్ పోస్టులో నాయి బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వారిని ముందుకు తీసుకొని రావాలని రాజకీయ రంగంలో నాయి బ్రాహ్మణు లకు తగిన ప్రాధాన్య ఇవ్వాలని కోరారు. నాయి బ్రాహ్మణ అభివృద్ధికి కృషి చేసిన పార్టీకే నాయి బ్రాహ్మణులు రుణపడి ఉంటారని తెలిపారు.

# ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం

# ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకుందాం

**- బీజేపీ రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కొల్లా చిట్టిబాబు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చిట్టిబాబు కొల్లా తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక మురుకంబట్టు, అగ్రహారం, ,చిన్న కొత్తూరు, ప్రాంతాలలో చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్ మోహన్‌తో ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చిట్టిబాబు కొల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ లో వ్యవస్థలన్నీ దారి తప్పయని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడుతోందని, రాష్ట్రం అప్పుల పాలై పోయిందని. కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాలను సక్రమంగా రాష్ట్రం వినియోగించుకోలేక పోవడం జరిగిందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అధికార మార్పిడి జరగాలని, ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ, జనసేన, టిడిపితో కలిసి ఈ రాష్ట్రంలో పోటీ చేస్తోందని, 2024 సార్వత్రిక ఎన్నికలలో చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్ మోహన్‌కు తమ విలువైన ఓట్లను


గురజాల, ఇతర టిడిపి జనసేన నాయకులతో ప్రచారంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చిట్టిబాబు కొల్లా

సైకిల్ గుర్తుపై ముద్రించి గెలిపించ అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ ,మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ రాజ్యసభ సభ్యురాలు దుర్గా రామకృష్ణ, కాజూరు బాలాజీ, మాజీ కార్పొరేటర్ వసంత్ కుమార్, జనసేన పార్టీ నాయకులు దయారాం, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపాలోకి టీడీపీ నుంచి భారీగా వలసలు

**సాదర స్వాగతం పలికిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాంతాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసల జోరు నెలకొంది. వైఎస్ఆర్సీపీ లో చేరేందుకు టీడీపీ శ్రేణులు క్యూ కడుతున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అంకిత భావంతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమానికి ఇతర పార్టీ నాయకులు మంత్ర ముగ్ధులయ్యారు. సోమవారం యర్రావారిపాలెం మండలం.. యల్లమంద గ్రామపంచాయతీ పరిధిలోని ఓ. ఎస్.



గొల్లపల్లికి టిడిపి శ్రేణులు వైఎస్సార్సీపీలో చేరారు. తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ క్రమంలో కులం, మతం, పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధికి కృషి చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. జై జగన్, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ప్రజా పథమే అజెండా గా.. నాటి నుంచి నేటి వరకు విలువలకే ప్రాధాన్యం ఇస్తూ.. విశ్వసనీయతే ప్రాణంగా సీఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజల్లోంచి పుట్టుకొచ్చి.. ప్రజాక్షేత్రంలోకి దూసుకెలుతున్న వైఎస్ఆర్సీపీకి ప్రజా బలం మెండుగా ఉందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది వైఎస్ఆర్సీపీకి తొలి విజయాన్ని అందిస్తామని పార్టీ శ్రేణులకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీ లో చేరిన వారిలో.. మిట్టపల్లి వెంకటేశ్వర రెడ్డి, మిట్టపల్లి ఇరగం రెడ్డి, కాల్వపల్లి నాగిరెడ్డి, మిట్టపల్లి ద్వారకనాథరెడ్డి, మిట్టపల్లి మదనమోహన్ రెడ్డి, కానాల శ్రీకాంత్ రెడ్డి, ముడుం అనిల్ కుమార్, కాల్వపల్లి రెడ్డప్ప రెడ్డి, ముంద్రే శ్రీనివాసులు, జోగి జగదీష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత డ్రైవింగ్‌పై డ్రైవర్లకు శిక్షణ

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం సమావేశ మందిరంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ డిపోలకు చెందిన డ్రైవర్లకు ప్రమాద రహిత, ఇంధన పొదుపు అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం ప్రముఖ ఇంద్రన్న పొదుపు శిక్షకులు ఎండి.హనీఫ్ ఆధ్వర్యంలో 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆరు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా ఈ డి మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు పాటించవలసిన మెలుకువలు,నైపుణ్యాలను మెరుగుపరచి వారిలో గల చిన్న చిన్న లోపాలను సరిజేసే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనివల్ల ప్రమాదాలను అరికట్టడంతో పాటు విలువైన ప్రాణాలు కాపాడటం అలాగే ఇంధన వినియోగం తగ్గి సంస్థకు ఏటా కోట్ల రూపాయలు ఆదాయం రావడం జరుగుతుందని అన్నారు. కడప జోన్ నందు ప్రతి ఏడాది జరిగే ప్రమాదాలలో సుమారు 50 నుంచి 50 మంది ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రతి డ్రైవరు ఎండి.హనీఫ్ చెప్పే విషయాలను శ్రద్ధతో అవగాహన చేసుకుని ఆచరించి రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే కాక ఇంధన పొదుపు కూడా సాధించి సంస్థ పురోభివృద్ధికి పాటుపడవలసినదిగా కోరారు.అనంతరం తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చంగల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి డ్రైవరు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ వృత్తిలో నైపుణ్యాలను పెంచుకొని సంవత్సర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి చిత్తూరు జిల్లాల డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్లు జి.నరసింహులు, నాగేశ్వరరావు,డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం. భాస్కర్, తిరుపతి మంగళం, అలిపిరి, చిత్తూరు-1 డిపో మేనేజర్లు,వివిధ డిపోల సూపర్వైజర్లు,సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.




తిరుతల బెల్వ చెట్టు నాటుతున్న దేవస్థానం చైర్మన్

# భరద్వాజ తీర్థంలో త్రిదళ బిల్వ చెట్లు

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం భరద్వాజతీర్థంలో త్రిదళ బిల్వ చెట్లును శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు భరద్వాజతీర్థంలో 750 త్రిదళ బిల్వ చెట్లును నాటడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర వాయు లింగేశ్వర క్షేత్రంలో వాయు లింగేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైనది త్రిదళ బిల్వ దళం పరమశివుడికి ఇష్టమైన త్రిదళ బిల్వ దళం. అటువంటి బిల్వ వనాన్ని ఏర్పాటు చేయాలని చాలా రోజులుగా ఆలోచిస్తున్నాను, ఎన్ డి ఆర్ సంస్థ అధినేత ఆదికేశవరెడ్డి 750 త్రిదళ బిల్వ చెట్లును విరాళంగా దేవస్థానానికి అందజేశారు. అదేవిధంగా బిల్వ చెట్లును ప్లాంటేషన్ బాధితులు కూడా తీసుకుంటూ ప్రతి చెట్టుకి డ్రిప్పు సిస్టంతో పైప్ లైన్లు కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులు అందరికి కూడా తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. అదేవిధంగా ఎన్నో రోజుల నుంచి యొక్క ఆలోచనను బిల్వ వనం ఏర్పాటు చేయాలని ఉండేది. అదేవిధంగా నా మిత్రుడు శ్యామ్ 250 బిల్వ చెట్లును కూడా విరాళముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు నర్సరీ విభాగం ఇంచార్జ్ శివ, సుదర్శన్ రెడ్డి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లికి ఘన స్వాగతం..

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ ఆదివారం ఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ సమక్షంలో బిజెపిలో చేరారు. తిరుపతి పార్లమెంటు అభ్యర్థిగా వెలగపల్లి వరప్రసాద్ పేరు ప్రకటించడం తొలిసారిగా తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రప్పతో కలిసి గూడూరుకి రావడంతో గూడూరు నియోజక వర్గ బిజెపి నాయకులు పపారెడ్డి పురుషోత్తం రెడ్డి, ఆరికట్ల



బాలకృష్ణ నాయుడు, బిందు రెడ్డి, సంజీవ నాయుడు, తో పాటు వెలగపల్లి వరప్రసాద్ అభిమానులు పెద్ద ఎత్తున బోధనం టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికారు. భారీ కార్ ర్యాలీతో రావడం జరిగింది. అనంతరం పోటు పాలెం కూడలిలో అయన మాట్లాడుతూ గూడూరు అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు.గూడూరు లో పెండింగ్ లో ఉన్నా పనులను పార్టీ అధికారం లోకి రాగానే పూర్తి చేస్తాను అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి జనసేన టిడిపి కూటమికి ఓట్లు వేసిఓటు వేసి గెలిపించాలన్నారు.

# అధికార పార్టీకి ఎన్నికల నిబంధనలు వర్తించవా?

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు కోడ్ వచ్చిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ, మిత్ర పక్షాలకు సంబంధించి పోస్టర్లను, బ్యానర్లను, ఫ్లెక్సీలను తొలగించిన ప్రభుత్వానికి అధికార పార్టీకి సంబంధించిన రంగులను మాత్రం ఇంత వరకు తొలగించక పోవడం శోచనీయమని చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో అధికారులను నిలదీశారు. చిత్తూరు రూరల్ మండలం పాలూరు పంచా యతీ అవతల హరిజనవాడలో ప్రజల అవస రాల నిమిత్తం ప్రభుత్వం నిర్మించిన వాటర్ ట్యాంకులపై వైసీపీ రంగులు వేశారు. ఆ రంగులను రంగులు తొలగించకుండా అలాగే ఉంచడం ఎంత వరకు న్యాయమన్నారు. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదా... అని ఆయన జిల్లా అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా తాగునీటి ట్యాంకులకు దిద్దిన ఆ రంగులను తుడిచి వేయాలని లేకుంటా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.


వైసీపీ రంగులతో ఉన్న నీళ్ల ట్యాంకు

# మా పొలాలకు దారేది...?

## - చలమంగళం గ్రామస్తుల ఆవేదన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** తాము పండించే పంట పొలాలకు దారి లేదని, దారి సౌకర్యం కల్పించాలని మండలం లోని చలమంగళం గ్రామపంచాయతీ గ్రామస్తులు సంబంధిత అధికారులను వేడుకున్నారు. పెద్దపంజాణి మండలం చలమంగళం గ్రామపంచాయతీ చలమంగళం ఎస్సీ కాలనీ సుమారు వంద కుటుంబాలు పొలాలకు వెళ్లే దారి గ్రామం మొదటి నుంచి ఫారెస్ట్ దాకా ఉండేది.సుమారు ఒకటిన్నర కిలోమీటర్ దారిని చుట్టుపక్కల భూ యజమానుల దురాక్రమణకు గురై పొలాలకు వెళ్లే దారి లేకపోవడం గ్రామస్తులు చాలా ఇబ్బందికి గురవుతున్నామని విలేకరులకు తెలిపారు. దారి సమస్యను రెవిన్యూ రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించి దారిని ఎవరైతే ఆక్రమించుకున్నారో వారిపై చర్యలు తీసుకొని పొలాలకు దారిహక్కు కల్పించి న్యాయం చేయాలని చలమంగళం గ్రామస్తులు కోరారు.

## మల్లం నాగరాజు వర్ధంతి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని రాచగున్నేరి గ్రామ పంచాయతీ ఛటర్జీ నగర్‌లో సోమవారం మల్లం నాగరాజు ప్రథమ వర్ధంతి కూడికను వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు రాచగున్నేరి పంచాయితీ మాజీ సర్పంచ్, జె.కె స్టీల్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా మల్లం నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి మీద పుట్టిన ప్రతి మనిషి ఏదో ఒక రోజు దేవుని సన్నిధికి చేరుకోవాల్సిందే అని తెలిపారు. అలాగే ఇదేవిధంగా సుఖ దుఃఖాలలో ప్రతి ఒక్కరూ సహోదర ప్రేమ కలిగి నడుచుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చటర్జీ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లగుంట చెక్పోస్ట్ వద్ద కార్వేటినగరం ఎస్‌సిబి ఎక్సైంజ్ సిఐ లక్ష్మీ దుర్గయ్య సిబ్బంది, స్థానిక పోలీసుల ద్విచక్ర వాహనాలు కార్లు, బస్సులు తనిఖీలు పడకుండా నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నగదు మద్యం ఎవరిన తరలిస్తుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వాళ్ళ హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో తమిళనాడు పోలీసులు ఆంధ్ర పోలీసులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు వైకాపా మండల కన్వీనర్ విజయ కుమార్ రెడ్డి అధ్యక్షతన సోమవారం ఉదయం పెనుమూరు శివాలయంలో పూజలో చేపట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి, విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు సమిష్టిగా కలిసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పెనుమూరు బజారు వీధి నుండి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పెనుమూరు లో ఎన్నికల ప్రచారాలతో ప్రజల్లోకి వెళుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, మనోహర్, యతీఈశ్వర్ నాయుడు, కిరణ్ కుమార్, ఉమాపతి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెనుమూరులో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిన వైకాపా శ్రేణులు

# అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయి : నెలవల

## - కొత్తూరులో టీడీపీ ప్రచార కార్యాక్రమం
## - ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెలవల
## - పెద్దఎత్తున పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో చేసిన అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ నందు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపి నియోజకవర్గ బాధ్యుడు నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపి,బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి డా. నెలవల విజయ్ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.యస్.స్సార్ కాంగ్రెస్ పార్టీ ధన బలాన్ని నమ్ముకొని రాజకీయాలు చేస్తుంటే తెలుగుదేశం పార్టీ మాత్రం ప్రజా బలాన్ని నమ్ముకొని రాజకీయం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడేదానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు. మండలంలో ఇసుక గ్రావెల్ మాఫియాలు ఎక్కువయ్యాయని, ప్రకృతి సంపదను వైసీపీ నాయకులు నాశనం చేస్తున్నారని వారు మండిపడ్డారు. అధికారులకి ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నెలకి సరిపడా తీసుకున్న జీతానికైనా న్యాయం చేయాలని , పకృతి సంపదను కొల్లగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాబలం చేకూరుతుందని నియోజకవర్గంలోని కార్యకర్తలంతా తెలుగుదేశం పార్టీ గెలిచే విధంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడుతు న్నారని వారు అన్నారు.



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో అత్యధిక మెజారిటీ తెచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అధ్యధిక మెజారిటీతో నియోజకవర్గ టీడీపి బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్‌శ్రీని గెలిపించాలని కోరారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, టీడీపి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, పేరం మధు నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, సిద్దలయ్య నాయుడు, పాలచ్చూరు నరేంద్ర యాదవ్, ఏడు కొండలు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, హరి నాయుడు, కెవి నాయుడు, యాగని బెన్ని, తాళ్ల యుగంధర్ గౌడ్, వట్టికుండల శేఖర్ నాయుడు, వెళ్ళంకి నరేంద్ర, ఉదయ్, వేలూరు రమణయ్య మారబత్తిన గురవయ్య, కలవకూరు సురేష్,రాపూరు పరుశురాం నియోజకవర్గం ఐ టీడీపి అధ్యక్షులు గోపాల్ కృష్ణా, మండల ఐ టీడీపి అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాల్గుణ పౌర్ణమి ఉత్సవాలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలం, అనుప్పల్లి పంచాయతీ రేకల చేను గ్రామ సమీపాన వెలసిన శ్రీ జన్మ స్థల శివాలయంలి నందు నిన్న రాత్రి ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు , వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి దాదాపు 400 మంది భక్తులు హాజరయ్యారు ముఖ్యంగా తిరుపతి నుండి 40



మంది భక్తులు వారి కుటుంబాలతో సహా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు స్వామీజీలు పాల్గొని, ఘనంగా నిర్వహించిన పౌర్ణమి ఉత్సవాల తీరును చూసి తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. శ్రీ ప్రతాప్ స్వామీజీ, ఏకవీరా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రసంగం, శ్వేత చంద్ర మౌళి, ప్రవచనం, ప్రముఖ పతంజలి యోగ గురువు ప్రభాకర్ శెట్టి , యోగ ధ్యానం యొక్క విశిష్టత గురించి ఉపన్యాసం, సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక హారతి మరియు గోకులాపురం ఉప్పిలి వంక, అనుపల్లి ,బ్రాహ్మణపల్లి భక్తులచే నిర్వహించిన భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులందరికీ నిర్వాహకులు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు, శివాలయం చుట్టూ సామూహిక ప్రదక్షిణలు నేతి గిన్నెలో చంద్ర దర్శనం, చంద్రునికి సామూహిక హారతి పౌర్ణమి హోమం నిర్వహించారు. పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొన్న ప్రముఖులందరికీ శ్రీ జన్మస్థల క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు సత్కరించి భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రార్థన మందిరాల్లో రాజకీయ ప్రచారాలు, సమావేశాలు నిషేధం

**కోట, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు ప్రార్థన మందిరాల్లో సభలు, సమావేశాలు ప్రచారాలు నిర్వహించుట నిషేధమని పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులు పేర్కొన్నారు. కోట పంచాయతీ కార్యాలయంలో పూజారులు, పాస్టర్లు, ఇమాములతో సోమవారం కోట బిట్1 గ్రామ సచివాలయంలో సమావేశం పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సెక్రటరీ శ్రీనివాసులు మాట్లాడుతూ పంచాయతీలోని దేవాలయాలు, మసీదులు, చర్చలలో రాజకీయ సమావేశాలును చీఫ్ ఎలక్షన్ కమిషన్ నిషేధించిందన్నారు. ఎటువంటి రాజకీయ సమావేశాలు ప్రచారాలు, పొలిటికల్ బ్యానర్లు, గోడ రాతలు, కరపత్రాల పంపిణీ వంటివి చేపట్టరాదన్నారు. అలా చేపట్టిన వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట పంచాయతీ పరిధిలోని పూజారులు, పాస్టర్లు , ఇమాములు, సెక్రటరీ రాజశేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## జోరుగా వైకాపా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని సంక్రాంతి పల్లి పంచాయతీ నందు గల వడ్డివాని చెరువు మిట్టపల్లి నూనె గుండ్లపల్లి బెరుపల్లి నందు పూతలపట్టు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రెడ్డప్ప ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటిని సీఎం జగన్ నెరవేర్చి మాట మీద నిలబడిన వ్యక్తిగా నిలిచారని సునీల్ కుమార్ అన్నారు ఎంపీ అభ్యర్థి ప్రచారం చేస్తూ మళ్ళీ నన్ను గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా ఎంపీపీ అమరావతి, మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి . రైతు విభాగ నాయకుడు, ప్రవీణ్ రెడ్డి. బీసీ నాయకులు దొరస్వామి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు యువత ఉపాధ్యక్షులు మహేంద్ర, కన్నయ్య యాదవ్ జ్యోతి హరి పద్మనాభం తులసి, నాగరాజా మొగిలి చంద్రారెడ్డి. శ్రీనివాసులు జయదేవ రెడ్డి మొగిలి రెడ్డి. గోవింద్ స్వామి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## టీడీపీ కూటమి అభ్యర్థికే మాదిగల మద్దతు

**నాయుడుపేట మేజర్ న్యూస్:** సూళ్లూపేట నియోజక వర్గంలో మాదిగలంతా మందకృష్ణ మాదిగ పిలుపుతో తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి డా.నెలవల విజయశ్రీ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకునేందుకు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎందుకు ఓడించాలో గడప గడపకు ఎమ్మార్పీఎస్ నాయకులు బాధ్యతగా వెళ్లి కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ కోరారు. ఎన్నికలకు ముందు ఎస్సీల వర్గీకరణ చట్టం విషయంలో మాదిగలకు మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి జగన్ మాదిగల ఏకైక ఆకాంక్ష ఐన ఎస్సీల వర్గీకరణ విషయం సుప్రీమ్ కోర్ట్ లో విచారణ జరుగుతున్న సందర్భంగా సుప్రీమ్ కోర్ట్ విచారణకు లాయర్ ని నియమించకపోగా మాదిగల పట్ల నిర్లక్ష్యం వహించారని, మాదిగలు తెలుగుదేశం వైపే వున్నారనుకుంటున్న కక్ష నేటికీ జగన్ కు ఉందని ఆయన విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ సాధిస్తామని సుప్రీమ్ కోర్ట్ లో కూడా ఏకపక్షంగా ఎస్సీల వర్గీకరణ పట్ల తీర్పు అనుకూలంగా వస్తుందని తద్వారా రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ను ఇంటికి పంపే బాధ్యతను మాదిగలే తీకుంటారని ఆయన హెచ్చరించారు. జగన్ వల్ల మాల, మాదిగల విద్యను అతలా కుతలం వేసాడని, రాబోవు ఎన్నికల్లో జగన్ ను మాల మాదిగలే ఓడించే దానికి సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ పత్రికా సమావేశంలో 6 మండలాల ముఖ్య నాయకులు ఎన్ ఎస్ ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు.

## మోటార్లు దొంగల అరెస్టు

**చిల్లకూరు మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలోని మోటార్లను దొంగలించే ముఠాను చిల్లకూరు ఎస్ఐ అంజిరెడ్డి సారథ్యం లో పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వారిని రూరల్ సీఐ వేణు గోపాల్ రెడ్డి అభినందిస్తూ అరెస్టు చేసిన దొంగలతోపాటు మోటార్లను స్వాధీనం చేసుకున్న వాటిని విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వేణుగోపాల్ రెడ్డి . దొంగల నుండి నుండి వివిధ కంపెనీల చెందిన 14 మోటార్లు, 100 కేజీ ల అల్యూమినియం వైరును స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 2,19000 ఉండవచ్చును. ముదాయిలు తాగుడు,జల్సాలకు బానిసై తరచూ దొంగతనం చేయడం అలవర్చు కున్నారని, వీరి పై చిల్లకూరు పోలీసు స్టేషన్లో 6 కేసులు నమోదయ్యాయని ఎస్. ఐ అంజిరెడ్డి తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన సిబ్బందిని డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి,రూరల్ సి.ఐ వేణుగోపాల్ అభినందించారు.



## 500 కుటుంబాలు టీడీపీలో చేరిక

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని టీడీపి కార్యాలయంలో చిల్లకూరు మండల పరిధిలోని ముత్యాల పాడు, తిక్కవరం, తోణుకు మాల గ్రామ సర్పంచులు శెనగ త్రివిక్రమ్ , భూపతి, తిక్కవరం గ్రామ ఉపసర్పంచి ఆవుల ప్రభాకర్, సీనియర్ నాయకులు పేజ్జాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, దువ్వూరి లింగారెడ్డి, వీరు సునీల్ కుమార్, నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. వీరికి గూడూరు ఎమ్మెల్యే టీడీపి అభ్యర్థి సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈకార్యక్రమంలో చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగు పార్టీ సీనియర్ నాయకులు సన్నా రెడ్డి వెంకటరమణారెడ్డి, ఎదనపర్తి భాస్కర్ రెడ్డి, నెల బల్లి భాస్కర్ రెడ్డి, గుండాల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి

### - జిల్లా టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పీటర్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఒక్క ఛాన్స్ ఇవ్వవలసిందిగా జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు పీటర్ తెలుగుదేశం పార్టీ అధిష్టానాన్ని మీడియా ద్వారా కోరారు. సోమవారం చిత్తూరు నగరం లోని స్థానిక కొంగారెడ్డిపల్లి నందు గల ఒక ప్రైవేటు హొటల్ నందు మీడియా సమావేశాన్ని పీటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీటర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ అభివృద్ధికి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో విశేష కృషి చేశానని, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీపీ, మండల స్థాయి, జిల్లా ఉపాధ్యక్ష స్థాయిలతోపటు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షునిగా నేటి వరకు కొనసాగుతున్నానని, పార్టీకి ఇంతగా సేవలందించిన తనను పక్కన పెట్టి ఎక్కడో ఇతర జిల్లా అయిన బాపట్ల ఉన్న రిటైర్డ్ ఉద్యోగిని తీసుకొని వచ్చి చిత్తూరు జిల్లా ఎంపీ అభ్యర్థిగా నియమించడం సబబు కాదని, తమ పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు ఇతర ఉన్నత స్థాయి అధినాయకులు మరో మారు ఆలోచన చేసి జిల్లాలో ఉన్న తెలుగుదేశం నాయకులు, ప్రస్తుతం 2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి నుంచి పోటీ చేయు అసెంబ్లీ అభ్యర్థుల ద్వారా తాను జిల్లాలో పార్టీ కోసం చేసిన సేవలను గూర్చి తెలుసుకొని అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో 85 శాతం వివిధ కులాలకు చెందిన తమిళలు ఉన్నారని, తమిళ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తనకు జిల్లాలో అనేకమంది నుంచి మద్దతు ఉందని, కావున తెలుగుదేశం పార్టీ విజయానికి కీలక పాత్ర పోషించగలనని ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో, తెలుగుదేశం పార్టీ, జిల్లా క్రిస్టియన్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు పీటర్

# ఆదిపత్య కుట్ర రాజకీయాలను ఎండగట్టండి

### - బీఎస్పీ విజయంలో బహుజనులు భాగస్వాములు కండి
### - బీఎస్పీ నేతలు పరంజ్యోతి, పూర్ణచంద్రరావు పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలు వేదికగా ఆధిపత్య కులాల కుట్ర రాజకీయాలను చర్చనీయాంశముగా మార్చి బహుజనులు రాజకీయ చైతన్యవంతులు కావాలని బహుజన సమాజ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి, రిటైర్డ్ డీజీపీ, రాష్ట్ర కోఆర్డినేటర్ జె.పూర్ణచందర్రావు పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్ క్లబ్ లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు బిఎస్పి అభ్యర్థుల రెండవ జాబితా ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా బహుజనను ఓటు బ్యాంకుగా మార్చుకొని ఆదిపత్య కులాలు అధికార కుట్ర రాజకీయాలతో వారి అణిచివేతకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా రాయలసీమ లోని అతి తక్కువ శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గం ఉన్న 63 నియోజకవర్గాలలో 40 మంది రెడ్డి సామాజిక వర్గమే ఆదిపత్య పోరులు పోటీలో ఉన్నారన్నారు. ఇది ఆదిపత్య కులాల అధికార దాహానికి నిదర్శనం అన్నారు. ఈ నేపథ్యంలో ఆదిపత్య కులాల కుట్ర రాజకీయాలకు చరమగీతం పలికి. బహుజనుల రాజ్యాధికారం దశగా అడుగులు వేస్తూ రామన్న ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా బహుజన సమాజ పార్టీ ఎన్నికల పోటీకి సన్నిద్ధమవుతోందన్నారు. బహుజనులు కేవలం ఓటు బ్యాంకుగా ఆధిపత్య కులాల అధికారానికి వంతెన పాడే పరిస్థితి నెలకొనడం శోచినీయమన్నారు. పక్క రాష్ట్రమైన తమిళనాడులో డాక్టర్ అంబేద్కర్, పెరియార్ లో ఉద్యమ స్ఫూర్తితో బహుజనులు అధికారంలో రాణిస్తున్నారన్నారు. అలాంటి చైతన్యాన్ని రాయలసీమలో రానీకుండా ఆధిపత్య కులాలు బహుజనులను అణిచివేస్తున్నారని వాపోయారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులు చేసేందుకు బీఎస్పీ కృషి చేస్తుందని తెలిపారు. బహుజనులకు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా బీఎస్పీ ఎన్నికల ప్రచారానికి సన్యుద్ధమైనట్లు తెలిపారు. ప్రజలు వాస్తవాన్ని గుర్తించి రానున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి బిఎస్పి ని బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ మల్లికల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల గౌతం, జోనల్ కోఆర్డినేటర్లు పి గురప్ప, టి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్. నాయకులు కేశవుల యాదవ్, వేణుగోపాల్ రాజు, వెంకటేష్, హనుమంత్, మహేష్ పాల్గొన్నారు.



# పాశిం సునీల్‌కు ఓటేద్దాం..అభివృద్ధికి చోటిద్దాం

### ఎస్సీ సెల్ గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి యల్లసిరి నాగార్జున

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ను ఎన్నికల్లో ఆదరించి,ఓటేసి అభివృద్ధికి తోటివ్వాలని ఎస్సీ సెల్ గూడూరు అధికార ప్రతినిధి ఎల్లసిరి నాగార్జున పేర్కొన్నారు.సోమవారం పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో,మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు, యూనిట్ ఇన్చార్జి కస్తూరయ్య సూచనలతో చిట్టమూరు మండలం ఈశ్వరవాకలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో చంద్రబాబు,గూడూరులో సునీల్ కుమార్ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు.ఐదేళ్ల వైకాపా పాలనలో అన్యాయాలు, అక్రమాలు,అరాచకాలతో అణగారిన సామాజిక వర్గాలు అన్ని విధాలా నష్టపోయారన్నారు.నాడు పాశిం సునీల్ కుమార్ ఎమ్మెల్యేగా ఒక్క చిట్టమూరు మండలంలో 224 కోట్ల 81 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈశ్వరవాక ఎస్సీ కాలనీలో సూపర్ సిక్స్ పథకాలను వివరించి, ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు.వైకాపా రాక్షస పాలనకు చరమగీతం,ప్రతి ఒక్కరూ తెలుగు దేశం పార్టీకి మద్దతు తెలిపి, అమూల్యమైన ఓటను సైకిల్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. ఉమ్మడి కూటమితోనే సుపరిపాలన సాధ్యమన్న ఆయన విద్యార్థులు, నిరుద్యోగులు,మహిళలు, రైతులు, అన్ని రంగాల బంగారు భవిష్యత్తుకు బాటలు పడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, కుటుంబ సాధికారిక సారథులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఐకమత్యంగా మెలుగుదాం..
# ప్రజలను చైతన్యవంతులను చేద్దాం..

**వైఎస్ఆర్సీపీ తిరుగులేని విజయానికి బాటలు వేద్దాం.. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తల సమైక్యతతో ఆవిర్భవించిందని, ఇదే ఐకమత్యంతో మెలగాలని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం యర్రావారిపాలెం మండల పరిధిలో పంచాయతీ నాయకులతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి ప్రజల కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని తెలిపారు. ప్రతి పక్షాలు మోస పూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే అవకాశం ఉందన్నారు. ఇటువంటి వాగ్దానాలతో ప్రజలు మోసపోకుండా చైతన్య వంతులను చేయాలని పార్టీ కేడర్ కు సూచించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి నవరత్నాలతో కూడిన సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. యర్రావారిపాలెం మండలం నుంచి పార్టీకి అత్యధిక మెజారిటీ న మోదు కావాలని కోరారు. ప్రజలు కూడా అందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. గడప గడపకు కార్యక్రమంలో మండల ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని గుర్తు చేశారు. ప్రతి ఇంట్లో వైఎస్ఆర్సీపీ స్టార్ క్యాంఫెయినర్ ఉన్నారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజక వర్గ అభివృద్ధికి రూ.960 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. తుడా ఛైర్మెన్‌గా తాను కూడా అభివృద్ధి పనులకు ప్రతి పల్లెకు నిధులు మంజూరు చేశామన్నారు. ప్రజా మద్దతు ఓటు రూపంలో తెలియజేసినందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతకుముందు నెరబైలు గ్రామంలో గుడిమిట్ట సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహానందీశ్వర విగ్రహ కుంబాభిషేకం కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊటుకూరి రెడ్డెమ్మ చెంగల్ రెడ్డి, జడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జున రెడ్డి. జేసీఎస్ కన్వీనర్ చెంగల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక

**పలమనేరు మెజర్‌న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్,గంటాపూర్, మేలుమాయి ప్రాంతాలకు చెందిన పలువురు వైకాపా కు చెందిన బీసీలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి అమరనాథ రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఈశ్వర్ దేవర్, శశికుమార్, కదిరేష్, అరుణ్, సెల్వ కుమార్, రాజేందర్, గణేష్, నాగరాజు, మళయరాజు, పళని, కన్నన్, సౌందరరాజన్, భాగ్యరాజ్, వాసు ఆచారి, రెడ్డి శేఖరచారి, వీరభద్ర, కేశవ, సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి, విజయ్, నవీన్ కుమార్, అర్జున్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు రవి, జిల్లా తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షులు ఖాజాపీర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి వెంకటరమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి సీటుపై పునరాలోచించకుంటే ఓటమి తప్పదు

- తిరుపతిలో నాన్ లోకల్ అరణికి ఆదరణ కష్టమే
- అరణీ శ్రీనివాసులకు కూటమి సహకారం అందించలేం
- కన్నీటి పర్యంతమైన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



సమావేశంలో కన్నీటి పర్యంతం అవుతున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు పోటీ చేసిన తిరుపతి టిడిపికి కంచుకోట వంటిదని, ఇక్కడ టిడిపి అభ్యర్థికి కాకుండా జనసేన అభివృద్ధికి సీటు కేటాయిస్తే ఓటమి తప్పదని టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ స్పష్టం చేశారు. సోమవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి తమ కుటుంబం చూపిన వివక్షత పట్ల సుగుణమ్మ భావోద్వేగంగా కన్నీటి పర్వంతంతో ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ఒత్తుల్లో భాగంగా తిరుపతి సీటు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు జనసేన కి కేటాయించారు. కానీ తిరుపతిలో జనసేన గెలుపు కష్టమవుతుందని, దీనిపై టిడిపి జనసేన అధినేతలు పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. తిరుపతిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తే టిడిపి బిజెపి ఉమ్మడి పార్టీ సభ్యులందరూ సహకరిస్తారే తప్ప ఇతరులకు సీట్లు కేటాయించడం వల్ల జనసేన గెలుపు సాధ్యపడదన్నారు. వైసీపీలో ఉన్న వ్యక్తులను తిరుపతి నుంచి పోటీ చేయిస్తే తాను సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని, కూటమి సభ్యులు సహకరించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. 1972లో వెంకటరమణతో తన వివాహం జరిగిందని, ఉద్యమం నుంచి 1978లో కాంగ్రెస్ పార్టీ తన భర్త వెంకటరమణ నగర అధ్యక్షుడు గా చేరారన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రజలకు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మబ్బు రామిరెడ్డి మున్సిపాలిటీ కైవసం చేసుకుని వైస్ చైర్మన్ గా 10 సంవత్సరాలు ఇరువురు కృషి చేసారు. మబ్బు రామిరెడ్డి చనిపోయాక కాంగ్రెస్ పార్టీ లో 1999 ఎమ్మెల్యే గా అవకాశం వచ్చిందనీ రాజకీయ చదరంగంలో ఓటమి చూసాము. 2004లో 45వేల మెజారిటీతో కాంగ్రెస్ జెండా ఎగురవేసామన్నారు. 2009లో ప్రజారాజ్యం రావడంతో బలిజ సామాజిక వర్గం నేపథ్యంలో రాజశేఖర్ రెడ్డి కరుణాకర్ రెడ్డికి సీటు ఇచ్చినా... విజయం వైపు మా తోడ్పాటు అందించామన్నారు. చిరంజీవి ఎమ్మెల్యే అయిన తిరుపతి ఇన్చార్జి గా వెంకటరమణ ఉన్నారన్నారు. 2012లో ఉప ఎన్నికల్లో సీటు పొంది ఓటమి చవి చూసానని, కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా అధికారం పోవడంతో 2014లో టీడీపీ పార్టీ లో చేరాము.. ఎమ్మెల్యేగా 3 నెలలో 45వేల మెజారిటీతో గెలుపొందామన్నారు. ఆయన మరణంతో ప్రజల బాధలు నేను చూడలేక ఉప ఎన్నికల్లో ఆశయ సాధన కోసం పని చేసి గెలిచామంటూ కన్నీరు పెట్టుకున్నారు. 2019లో ఎమ్మెల్యేగా టిక్కెట్ ఇచ్చారు. 13 రౌండ్లలో 3వేల మెజారిటీతో ఉన్న గెలిచాను... కాని దారుణానికి బలైపోయాను. అయినప్పటికీ మరసటి రోజు నుంచి ఈరోజు వరకు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీనీ ఏవరైతే తిట్టారో వారి వద్ద చేతులు కట్టుకుని పని చేయాలంటే... నేను చేస్తాను....కాని క్యాడర్ పనిచేయదని చెప్పుకొచ్చారు. వైసీపీలో పనికి రారని తోసేస్తే ఎంపీ ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారు. మీకు లెక్కలు లేవా.. తెల్లవారి చేరితే సాయంత్రానికి సీటు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఇది న్యాయమా.. ధర్మమా చెప్పాలన్నారు. దీనిని తిరుపతి ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. స్దానిక నాయకులు లేరా...నా భర్తను కొట్టారు.. కిడ్నాప్ చేశారు... కూటమి నుంచి జనసేనకు సీటు పవన్ వస్తారంటే సంతోషించాను... ఎవరో... ఎక్కడ నుండి వచ్చిన వారికి సీటు ఇచ్చిన నేను పని చేసేందుకు సిద్దం కాని నన్ను నమ్ముకున్న నాయకులకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. వారు ఇతరులకు ఎలా పని పనిచేస్తారో చెప్పాలన్నారు. తిరుపతి సీటు విషయంలో అధినాయకత్వం పునరాలోచన చేయాలన్నారు. అహర్నిశలు టిడిపి కోసం పని చేశానని, చంద్రబాబు సర్వేలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. టిడిపి, జనసేన ప్రధాన నేతలు అసెంబ్లీ స్థానంపై పునరాలోచన చేయాలి. వైకాపాతో అనునిత్యం పోరాటం చేశాం... వైకాపా నుంచి వచ్చిన వారికి కేటాయిస్తే జనం అంగీకరించడం లేదన్నారు. తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రం.. వైకాపా నేతల ఆగడాలపై అడుగడుగునా ఎండగట్టాం అయినా తనకు సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు నుంచి వస్తున్న వ్యతిరేకతను పార్టీ అధినేతలు సర్వేల ద్వారా తెలుసుకొని సీటుపై మంచి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక సమావేశంలో సుగుణమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కోదండరామ స్వామి రథోత్సవం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని రాళ్ళబూదుగూరు లో వెలిసిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7 వ రోజు సోమవారం అంగరంగ వైభవంగా రాతి చక్రాల రథోత్సవంపై శ్రీ కోదండరామ స్వామి విశేష అలంకారంతో రాళ్ళబూదుగూరు గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లోని రథోత్సవంలో భాగంగా రాళ్ళబూదుగూరు వంశ పారంపర్య ధర్మకర్తలు కే జే ప్రశాంత్ నాయుని వారిచే, రెడ్డి సంఘం (జేఏసీ) వారి తరఫున వేల వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో భాగంగా మంగళ వాయిద్యాలు, కేరళ వాయిద్యాలు,డప్పు వాయిద్యాల, కోలాటాల నడుమ రాతి చక్రాల మహా రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ రథోత్సవానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, సతీమణి దుర్గ రథోత్సవానికి హాజరయ్యారు. వచ్చిన భక్తాదులు రథోత్సవంలో పాల్గొని వారి మొక్కులను తీర్చుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది వారిచే బందోబస్తు అందించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాలు, పానకం పంచి పెట్టారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# కుప్పంలో నిర్వహించిన ప్రజాగళంలో మహిళలతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖాముఖి





## నాలుగో వార్డ్ లో వైసిపి ఎన్నికల ప్రచారం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా మేరీగా మురళి గూడూరు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని, మేరీగ మురళి కుమారుడు రేవంత్ చక్రవర్తి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు పెట్టా పట్టారు, బొమ్మిడి శ్రీనివాసులు 4వ వార్డు మాజీ కౌన్సిలర్ గిరి బాబు, విజయ్ భాస్కర్ రెడ్డి, కోట కృష్ణ, రాఘవ రెడ్డి, వినయ్, కృష్ణ, మైనారిటీ నాయకులు మగ్దూమ్ మొహిద్దీన్, అల్తాఫ్, వినోద్, బాబు,పూర్ణ, వినోద్, ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డి, మేరీగా మురళి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## చంద్రగిరిలో వైసీపీకి ఎన్నికల నియమావళి వర్తించదా.?

### కార్యకర్తల జోలికివస్తే ఊరుకోను: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవలో అధికారులు ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినా కూడా తరిస్తూనే ఉన్నారని, దీని ప్రతిఫలం అనుభవించక తప్పదని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని హెచ్చరించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు నియమావళిని తప్పకుండా పాటించాల్సిన అధికారులు అధికార పార్టీకి ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీకి ఒకరకంగా నిబంధనలను అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి టిడిపి కార్యకర్తలపై భౌతిక దాడులు చేయాలని ఉసిగొల్పడం మంచి పద్ధతి కాదని, దమ్ముంటే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనతో తలపడాలని సవాల్ విసిరారు. వైసీపీని వీడే నాయకులను కూడా కొట్టాలని పురమాయిస్తున్నారని, చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తనకు వైసీపీలో ఉన్న నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 2019 ఎన్నికల్లో కుల, మతాల మధ్య చిచ్చులు పెట్టి గెలుపొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మళ్లీ ఇదే పంథాను అనుసరిస్తున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఐదు మండలాలలో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేశారని, అందరూ ఎమ్మెల్యే చెవిరెడ్డి దగ్గర ఉన్న వారేనని దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. గడిచిన పదేళ్లుగా ఎమ్మెల్యే చెవిరెడ్డి కోసం పని చేసిన కార్యకర్తలకు చెరువు పోరంబోకు భూములు, ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకోండి అని చెప్పడం వారిని మోసం చేసినట్టే అన్నారు. భూ కబ్జాలపై ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తగిన విచారణ చేయించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇకనైనా ప్రభుత్వాధికారులు మేల్కొని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుపతి రూరల్ టీడీపీ మండలఅధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మధు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపికి వలసలు...



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం, గంగుడు పల్లి పంచాయతీకి చెందిన గురవా రెడ్డి, బండి భయ్యా రెడ్డి, చక్రి రెడ్డి, కె.నరసింహులు, సంజీవ రెడ్డి, వెంకటరమణ వీరితో పాటుగా మొత్తం 10 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరడం జరిగింది. వారికి పులివర్తి నాని పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పులివర్తి నాని పోరాట పటిమకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు... పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాట ఇచ్చారు. అనంతరం భోజనం చేస్తూ తదుపరి కార్యాచరణ గురించి టిడిపి కార్యకర్తలను సన్నద్ధం కావాలని సూచించారు.

**నల్లమాని కాలువ,హరిజన వాడలో :** తనపల్లి పంచాయితీ, నల్లమాని కాలువ, హరిజనవాడలో అంతా పసుపు మయంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరిన ఎక్స్ వీఆర్వో అర్జునయ్య, కె సహదేవయ్య, పి అర్జునయ్య, పి రవి, పి చంద్రమౌళి, ఎం రవి, పి శివశంకర్, వివేక్, యశ్వంత్, ఎం తిరుపాల్, పురుషోత్తం వీరితో పాటుగా 15 కుటుంబాలకు పులివర్తి నాని పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పులివర్తి నాని పోరాట పటిమకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు... పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఆర్డీఓ సమీక్ష

**గూడూరు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులు తీసుకోవాల్సిన అనుమతులు పర్యవేక్షణపై ఆర్డీఓ కిరణ్‌కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల వ్యయ పరిమితులపై అసెంబ్లీకి రూ.40 లక్షలు, పార్లమెంట్‌కు రూ.95 లక్షలు నిర్ణయించినట్లు తెలిపారు. అంతకు మించి ఖర్చు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ ప్రచారం వినియోగిం చేందుకు పది వాహనాలకు అనుమతి



ఉంటుందని దాన్ని కూడ సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు తమ కార్యాలయాలను పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల ఆవల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలా గే 40 శాతం మించిన అంగవైకల్యం కలిగిన ఓటర్లు, 85 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి ఎన్నికల నియమావళి ప్రకారం ఫాం-20ద్వారా రిటర్నింగ్ అధికారుల నుంచి అనుమతి పొందవచ్చని తెలిపారు. ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు ఉద్దేశించిన సి-విజిల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా అవాంతరాలు, ఇరత సమస్యలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తసీఉకుంటామని తెలియచేయాలని సూచించారు.

## వైకాపాని ఆదరించండి... మరింత అభివృద్ధి చేస్తాం

**సోమల,మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోక్కసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంగాధరం, అన్నారు. సోమవారం పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిగా పోటి చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా మండలంలోని 15 పంచాయతీలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అందించిన లబ్దిని వివరిస్తూ మండలం నుంచి అత్యధిక మెజారిటీతో మన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. సోమలలో పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ రమణయ్య, మాజీ సర్పంచ్ శ్రీరాములు,వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి,సీనియర్ నేతలు మొగిళప్పగారి శ్రీనివాసులు, రమణ, పొదల గుంటపల్లెలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,సర్పంచ్ జయరాం, నంజంపేటలో మాజీ ఎంపీపీ ఝాన్సీ



లక్ష్మీ,ఖయ్యూం,హరినాథ్,పెద్ద ఉప్పరపల్లెలో గణపతి,జిలానీ,మస్తాన్ వలీ,బషీర్,81 చిన్న ఉప్పరపల్లెలో పార్టీ జిల్లా కార్యదర్శి శీలం బాస్కర్,శివమూర్తి,మునుస్వామి,తులసీ,ఎస్.నడింపల్లిలో మాజీ ఏఎంసీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు,వైస్ ఎంపీపీలు, ప్రభాకర, సయ్యద్ బాష,సర్పంచ్ వెంకటరమణ, సాంబయ్య, ఇరికిపెంటలో ఎంపీటీసీ వేముల హరినాథ, సర్పంచ్ రెడ్డప్ప, సూర్య నారాయణ రెడ్డి,గండికోట రాజ, కందూరులో ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచ్ మసూద్,జిల్లా పార్టీ యూత్ కార్యదర్శి కిరణ్,పగడాల శివ,రాజారెడ్డి, అదం ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మిడియా కో కన్వీనర్ షేక్ బాషా,కుమార్ రాజ,చెన్నకేశవులు,గౌస్ పీర్ వసంతమ్మ, సురేంద్ర, ఐలా సూరి, ముబారక్, పురుషోత్తం పాల్గొన్నారు.

## జగన్ పాలనలో బీసీలకు రక్షణ కరువు .. వైసీపీకి ఎన్నికల్లో బీసీల సత్తా చూపుతాం

### టిడిపి తిరుపతి పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జగన్ పాలనలో బిసి వర్గాలకు రక్షణ కరువైందని, బీసీలను చిత్రహింసలకు గురి చేస్తూ దాడులు చేస్తూ ఆస్తుల వంశం చేసి హద్దులకు గురి చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చూపీ వైసీపీని సాగనంపడం ఖాయమని టిడిపి తిరుపతి పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం హెచ్చరించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలను అనగదొక్కే ప్రయత్నంలో భాగంగా బైసిలని వివిధ రకాలుగా హింసించి హత్యలు చేయిస్తున్నారని వైసిపి పై మండిపడ్డారు. ఇటీవల కడప జిల్లాకు చెందిన సుబ్బారావు, పద్మావతి, వినయ కుటుంబ సభ్యులకు సంబంధించిన స్వయార్జితమైన భూమి సర్వేనెంబర్ 21/87/2 లో 3.10 ఎకరాల భూమిని స్థానిక వైయస్సార్ సిపి నాయకులు ఆన్లైన్లో పేరు మార్చి చివరికి ఆ కుటుంబం మూకుమ్మడి ఆత్మహత్యకు పాల్పడేలా చేశారన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటూ పోగొట్టుకున్న వారి భూమిని వారి కుటుంబ సభ్యులకు చేర్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి దృష్టిలో సామాజిక న్యాయం అంటే బీసీలను టార్గెట్ చేసి హత్య చేయడమేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న ధమనకాండలను ఆపాలని, ఇప్పటివరకు జరిగిన ఘటనలపై విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బీసీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలను గుర్తించి వారికి రక్షణ కల్పించడానికి బీసీ రక్షణ చట్టాన్ని మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని బీసీలంతా టిడిపికి అండగా నిలవాలని, తమని తాము రక్షించుకోవడానికి ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు సత్తు మధుసూదన్ యాదవ్, శంకర్, సత్యవతి, తంజావూరు రామయ్య, భక్తవత్సలం, జగన్నాథం, అశోక్ పాల్గొన్నారు.



# తనపై నమ్మకంతో తిరుపతి ఎమ్మెల్యే అవకాశం పవన్ కల్పించారు

**గెలుపుతో పవన్ కు గిఫ్ట్ ఇచ్చేందుకు ప్రజలు ఆకాంక్ష...ఆశించిన టికెట్ దక్కలేదని టిడిపి జనసేన నేతలు బాధపడుతున్నారు**

**కులమ్మతో అందర్నీ కలుపుకుపోతా ....27 నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తా...సహకరించి గెలుపుకు తోడ్పడండి ...తిరుపతి జనసేన అభ్యర్థి శ్రీనివాసులు**



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఒత్తులో భాగంగా తనపై నమ్మకంతో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించడం సంతోషకరమని తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. సోమవారం తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తో కలిసి ఆయన మాట్లాడారు. తిరుపతిలో తన గెలుపును తమ అధినేత పవన్ కళ్యాణ్ కు గిఫ్టుగా ఇచ్చేందుకు ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. ఎన్నికల పోత్తులో భాగంగా బిజెపి, టిడిపి జనసేన పార్టీలు తమ తమ అభ్యర్థులను ప్రకటించారని, మూడు పార్టీలు నేత లు కార్యకర్తలు సహకారం అందించి గెలుపుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే పొత్తుల నేపథ్యంలో తిరుపతి టికెట్ ఆశించి పొం దలేని టిడిపి, జనసేన నేతలు బాధపడు తు న్నారని పేర్కొన్నారు. టిడిపి, జనసేన పార్టీల అది . నేతల ఆదేశాల మేరకు ఆయా పార్టీలకు నేతలు కార్యకర్తలు సహకారం అందించి గెలుపుతో అధికారం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. సుగుణమ్మ తన సోదరి లాంటిదని, ఆమెతోపాటు తిరుపతి టికెట్ ఆశించిన జనసేన పార్టీ నేతలను కలుపుకొని ముందుకెళ్తానని స్పష్టం చేశారు. ఈనెల 27వ తేదీన జీవకోన కపిలేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. వైసిపి తనకు అన్యాయం చేస్తే జనసైనికులు తనను అక్కున చేర్చుకున్నార అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో తిరుపతి ఒకటని, తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి బాటలో నడుపుతానని తెలిపారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్సిపి పాలనలో అక్రమాలను అరికెట్టి ప్రజా సంక్షేమం కోసం తిరుపతి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గతంలో నేను టిడిపి జిల్లా అధ్యక్షులుగా రెండుసార్లు ఎన్నికై టికెట్ పొందలేకపోయానన్నారు. టికెట్ ఆశించి దక్కకపోవడం బాధాకరమని ఆ పాదం నేను కూడా అనుభవించాను అన్నారు. పవిత్రమైన తిరుపతి నగరాన్ని వైసీపీ నాయకులు ఐదేళ్ల పాలనలో పవిత్రతను దెబ్బతీశారని మండిపడ్డారు. వైసిపి పాలనలో తిరుపతిని గంజాయి కి వ్యాపార కేంద్రంగా మార్చేసారని విమర్శించారు. వైసిపి ముఖ్య నేతలు కబ్జాలతో దోపిడీకి పాల్పడ్డారని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వైసిపి నేతలు ఆక్రమించుకున్న భూమలను స్వాధీనం చేసి బాధితులకు అందజేస్తానని తెలిపారు. వైసిపి అవినీతి పాలన అంతముంగించేందుకు సమయం ఆసన్నమైందని, ఈ సమయంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు యుద్ధం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ముఖ్య నేతలు, వీర మహిళలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నువ్వు సిద్ధమైతే నేను దేనికైనా సంసిద్ధం ... రఫీ కామిరెడ్డి



**నాయుడు పేట, మేజర్ న్యూస్ :** నువ్వు సిద్ధమైతే నేను దేనికైనా సంసిద్ధం మని రఫీ కామిరెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్యనారాయణరెడ్డి ది నోరా..లేదా...చెత్తకుప్పా?పని మానేసి... పనికిమాలిన మాటలు మాట్లాడవద్దు సత్యనారాయణ రెడ్డిని హెచ్చరించారు. నీవల్ల నియోజకవర్గంలో పార్టీ సర్వం నాశనం అయిపోయిందన్నారు. గొర్రె కసాయి వాడిని నమ్మినట్టు ఆ ఎమ్మెల్యే నిన్ను నమ్ముతున్నాడన్నారు .ప్రెస్ మీట్ పెట్టి వెంట్రుకల గురించి మాట్లాడుతున్నావు... నీ ఒక్కడికే ఉన్నాయా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే 400 కోట్లు దోచుకున్నాడు... 500 కోట్ల దోచుకున్నాడు.. అని చెప్పింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ఆయన దోచుకున్న500 కోట్లలో నీ వాటా ఎంత అన్నారు. నువ్వు అరుంధతి సినిమాలో పశుపతి లాంటోడివి.. నువ్వు అమ్మా.బొమ్మాళీ అంటే చాలు స్వర్ణముఖి నదిలో ఇసుక ఖాళీ అయిపోతుందన్నారు. ఏంటి నేను బచ్చానా.. 2014 ఎన్నికల్లో ఈ బచ్చానే మీకు ఆధారమయ్యాడు 2019లో ఈ బచ్చాదగ్గరే నీ అడ్డ పెళ్ళకూరు మండలంలో.. ప్రచారం చేయించావు. మర్చిపోయావా అన్నారు. 2023 జనవరి 1న మీ ఇంటికి ఎవ్వర్నీ రానివ్వకుండా ఎమ్మెల్యే అష్టదిగ్బంధనం చేస్తే నేను 40 మందితో నీ ఇంటికి వచ్చా అప్పుడు తెలియదా నేను బచ్చానా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట, తెలుగుదేశం పార్టీ నాయకులు. నెలవల రాజేష్, లాయర్ చంగయ్య, దార్ల రాజేంద్ర. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## మోహిత్ రెడ్డిని గెలిపించండి

**చంద్రగిరి అభివృద్ధే ధ్యేయంగా సేవ చేస్తారు**

చంద్రగిరి మేజర్ న్యూస్ ..."జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ది దారుల ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే చెవిరెడ్డి మరదలు చెవిరెడ్డి మంజుల వెల్లడించారు. చంద్రగిరిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి తన కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా ప్రజలను బావిస్తూ అడగకుండానే అన్నీ చేశారన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో జనం ముందుకు వచ్చి ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్ ను నిండు మనస్సుతో మీ బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఆదరించాలని ఆమె అభ్యర్థించారు. చంద్రగిరి మండలం కల్ రోడ్డుపల్లి పంచాయతీలో అముదాలకోన, రైల్వే కాలనీ, కల్ రోడ్డుపల్లి, ఎస్.సి.కాలనీ, కొత్త ఇండ్లు, దనమూర్తిపల్లి గ్రామాలలో 'మీతోనే..మీ మోహిత్ ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ ఆప్త చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 978 కోట్లతో పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ మరింత ఉత్సాహాన్ని తెచ్చిందన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మీ చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్ ను ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు వెంకటరత్నం, అశ్విని ప్రవీణ్ కుమార్, సులోచన, డివిజన్ అధ్యక్షులు అగరాల దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, యువ నాయకులు కొటాల రమేష్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, బాలాజీ, మోహన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## న్యాయ విద్యార్థుల సంబరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఐదు సంవత్సరాల న్యాయవిద్యను ప్రవేశపెట్టి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం జరిగే న్యాయ కళాశాల ఉత్సవాలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవిచంద్ర చూడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు కళాశాల ఇన్చార్జ్ డీన్ ఆచార్య వీఆర్సీ కృష్ణయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో కేరింతలతో సోమవారం సాయంత్రం పరిపాలన భవనం ఎదుట చిందులేశారు. దేశ అత్యంత స్థాయి అత్యున్నత స్థాయి న్యాయవ్యవస్థ అధిపతి అయిన సుప్రీంకోర్టు జడ్జ్ జస్టిస్ వైవి చంద్ర చూడ్ ఈ కార్యక్రమానికి అతిథిగా రావడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది ఈ సందర్భంగా గత వారం రోజులుగా విద్యార్థులు ఆటల పాటల పోటీలలో తోపాటు కీస్ వంటి కాంపిటీషన్ పోటీలలో తీవ్రంగా శ్రమిస్తున్నారు ఇందులో భాగంగా పరిపాలన భవనం ఎదుట సాయంత్రం గంటన్నర సేపు విద్యార్థులు వివిధ జాతీయ ఇన్స్పిరేషనల్ సంఘాలకు డాన్సులు వేసి అలరించారు. దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హాజరు కావడం పట్ల ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య వంగిమల శ్రీకాంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎస్వీయూ విద్యార్థులు చక్కగా క్రమశిక్షణతో, నిబద్ధతతో చదువులలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యార్థులు, ఇతర కళాశాల విద్యార్థుల ప్రతిభాపాటవాలు, విద్యార్థుల సంబరాలు యూనివర్సిటీ ప్రతిష్టను దేశస్థాయిలో ఇనుమడింప చేస్తాయి.



## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి : తెలుగుదేశం మహిళ నేత బొజ్జల రిషిత రెడ్డి



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం గుర్రప్ప నాయుడు కండ్రిగ, ఎగువ కొణతనేరి గ్రామం నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ – జనసేన –బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి గుర్రప్ప నాయుడు కండ్రిగ, ఎగువ కొనతనేరి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. జనసేన నాయకులు ప్రచారం లో పాల్గొని బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దత్తు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, క్లస్టర్ గాలి చలపతి నాయుడు, మునిరాజా నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం,జడ్పీటీసీ తిరుపలయ్య, చెంచయ్య నాయుడు,జయచంద్ర నాయుడు,ప్రవీణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాలాజీ రెడ్డి,సర్పంచ్ బాలాజీ నాయుడు,లెక్కల మురళి,మునిరత్నం,గ్రామ నాయకులు పవన్, శంకర్ నాయుడు, శశిధర్ నాయుడు, మునిరాత్మంరాయుడు,భాస్కరయ్య,వెంకట ముని నాయుడు,రమేష్ నాయుడు, జీ రమేష్ నాయుడు, కుమారి,వేంకటాద్రి నాయుడు, దామోదర్ నాయుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు,

## మార్వాడి యూనివర్సిటీ కార్యాలయం ప్రారంభం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**

గుజరాత్ రాష్ట్రానికి చెందిన మార్వాడి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని అక్షర ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతిలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్వాడి యూనివర్సిటీ సిఎస్ఈ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కృనాల్ వగేల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గుజరాత్ రాష్ట్రంలో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ కడిగి, సామాన్యులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మార్వాడి అని తెలియజేశారు. 480 పైచిలుకు కంపెనీలు 15 విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకున్న ఏకైక విద్యాసంస్థ మార్వాడి అన్నారు. ఉన్నత ప్రతిభావంతులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఆహ్లాదకరమైన హాస్టల్ వాతావరణం ప్రత్యేకించి మహిళా విద్యార్థులకు సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. విద్యార్థులు దీని సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షర ఎడ్యుకేషనల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ కన్యాపురి శ్రీనివాస్, డైరెక్టర్ బి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## న్యాయ విద్యార్థుల సంబరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఐదు సంవత్సరాల న్యాయవిద్యను ప్రవేశపెట్టి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం జరిగే న్యాయ కళాశాల ఉత్సవాలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవిచంద్ర చూడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు కళాశాల ఇన్చార్జ్ డీన్ ఆచార్య వీఆర్సీ కృష్ణయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో కేరింతలతో సోమవారం సాయంత్రం పరిపాలన భవనం ఎదుట చిందులేశారు. దేశ అత్యంత స్థాయి అత్యున్నత స్థాయి న్యాయవ్యవస్థ అధిపతి అయిన సుప్రీంకోర్టు జడ్జ్ జస్టిస్ వైవి చంద్ర చూడ్ ఈ కార్యక్రమానికి అతిథిగా రావడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది ఈ సందర్భంగా గత వారం రోజులుగా విద్యార్థులు ఆటల పాటల పోటీలలో తోపాటు కీస్ వంటి కాంపిటీషన్ పోటీలలో తీవ్రంగా శ్రమిస్తున్నారు ఇందులో భాగంగా పరిపాలన భవనం ఎదుట సాయంత్రం గంటన్నర సేపు విద్యార్థులు వివిధ జాతీయ ఇన్స్పిరేషనల్ సంఘాలకు డాన్సులు వేసి అలరించారు. దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హాజరు కావడం పట్ల ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య వంగిమల శ్రీకాంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎస్వీయూ విద్యార్థులు చక్కగా క్రమశిక్షణతో, నిబద్ధతతో చదువులలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యార్థులు, ఇతర కళాశాల విద్యార్థుల ప్రతిభాపాటవాలు, విద్యార్థుల సంబరాలు యూనివర్సిటీ ప్రతిష్టను దేశస్థాయిలో ఇనుమడింప చేస్తాయి.

## మధుసూదన్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎడ్యుకేషన్ విభాగం పరిశోధక విద్యార్థి గాజులపల్లె మధుసూదన్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఆచార్య వి.దయాకర రెడ్డి పర్యవేక్షణలో "ఇన్ఫ్లుయన్స్ ఆఫ్ అడ్జస్ట్మెంట్ ప్రాబ్లమ్స్ అన్ ది అచీవ్మెంట్ ఆఫ్ యస్.సి స్టూడెంట్స్ ఇన్ రెసిడెన్షియల్ అండ్ నాన్- రెసిడెన్షియల్ స్కూల్స్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లో అనేక పరిశోధన వ్యాసాలను ప్రచురించారు. ఇందుకుగాను ఆయనకు ఎస్వీయూ పిహెచ్.డి డిగ్రీని ప్రదానం చేశారు. మధుసూదన్ రెడ్డికి డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

తిరుమల మేజర్ న్యూస్,

## శ్రీవారి సన్నిధిలో చిన్నారుల సంబరాల హోలీ



**తిరుమల మేజర్ న్యూస్:** ఏడు కోండల స్వామి సన్నిధిలో ఏడు రంగులను చిన్నారులు ఒకరిపై ఒకరు చల్లుకుని కుల, మత బేధాలు లేకుండా అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగను చేసుకున్నారు. ఈ పండుగ నాడు చిన్నా పెద్దా తేడా లేకుండా కేరింతలు అంబరాన్ని తాకుతాయి. రంగులతో తడిసి ముద్దయిన చిన్నారులు పుడమితల్లిని రంగుల గంగతో పులకించిపోయేలా చేసారు. చలికాలం పోయి వచ్చే వేసవి వేళలో వసంత ఋతువుకి ఆహ్వానం పలికే వేడుకే హోళి. తిరుమలలో శ్రీవారి ఆలయం ముందర చిన్నారులు ఈ హోలీ పండుగను అంగరంగ వైభవంగా చేసుకున్నారు.

## మోహిత్ రెడ్డిని గెలిపించండి



**చంద్రగిరి మేజర్ న్యూస్ :** "జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ది దారుల ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే చెవిరెడ్డి మరదలు చెవిరెడ్డి మంజుల వెల్లడించారు. చంద్రగిరిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి తన కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా ప్రజలను బావిస్తూ అడగకుండానే అన్నీ చేశారన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో జనం ముందుకు వచ్చి ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్ ను నిండు మనస్సుతో మీ బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఆదరించాలని ఆమె అభ్యర్థించారు. చంద్రగిరి మండలం కల్ రోడ్డుపల్లి పంచాయతీలో అముదాలకోన, రైల్వే కాలనీ, కల్ రోడ్డుపల్లి, ఎస్.సి.కాలనీ, కొత్త ఇండ్లు, దనమూర్తిపల్లి గ్రామాలలో 'మీతోనే..మీ మోహిత్ ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ ఆప్త చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు వెంకటరత్నం, అశ్విని ప్రవీణ్ కుమార్, సులోచన, డివిజన్ అధ్యక్షులు అగరాల దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, యువ నాయకులు కొటాల రమేష్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, బాలాజీ, మోహన్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.

**గరుడ వాహనం – సర్వపాప ప్రాయశ్చిత్తం**

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞాన వైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.వాహన సేవలో తిరుమల చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.





## ఘనంగా హోలీ సంబరాలు

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్:** స్థానిక చిన్న బజారు వీధిలో సోమవారం హోలీ సందర్భంగా జిత్తు జ్యువెలర్స్ అధినేత జిత్తు



ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండగ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిత్తు జ్యువెలర్స్ అధినేత జిత్తు మాట్లాడుతూ హోలీ అనేది రంగులు, పండుగ అని హిందువుల వసంతకాలంలో వచ్చే ఈ పండగ ను భారతదేశం లోనే కాకుండా నేపాల్ ,బాంగ్లాదేశ్ , ప్రవాస భారతీయులు కూడా దీనిని ఘనంగా పండుగ జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ పండుగ సమయంలో చిన్నారుల నుంచి పెద్ద వాళ్ల వరకు రంగుల , గుడిని రంగు నీళ్లను తడిసి ముద్దవుతారని తెలియజేశారు. ఇలా రంగులు పువ్వుల ఒకరిపై ఒకరు చల్లుకోవడం వల్ల స్నేహ బంధాలు, ప్రేమ, సౌభాగ్యాలు పెరుగుతాయని చాలామంది నమ్మకం అని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువరజ్, గుణ, లాలూ, ముఖేష్, హరీష్ పాల్గొన్నారు.

# పిజీ వైద్య విద్యార్థులకు ఎథిక్స్ పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో సోమవారం భువన విజయం ఆడిటోరియంలో పీజీ వైద్య విద్యార్థులకు మెడికల్ ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎథికల్ మెంబర్ ప్రొఫెసర్ డాక్టర్ రాయపు రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ఎస్వీ వైద్య కళాశాల పీజీ వైద్య విద్యార్థులకు వైద్యంలో అనుసరించవలసిన పద్ధతులు, వాటి ఆవశ్యకతను గురించి అన్ని విభాగాల పీజీ వైద్య విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్య లోని ఎప్పటికప్పుడు వస్తున్న , కొత్త కొత్త వ్యాధులు, మెడికల్ టెక్నాలజీ తో ఎదుర్కోవలసిన వాటిలోని ఆవశ్యకతను, ప్రజలకు, రోగులకు అందించవలసిన వైద్యం పై చర్చ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న వైద్యంలో నియమ నిబంధనలకు అనుసరించి, మన వైద్యం చేస్తున్నామా లేదా అని ప్రతి ఒక్క పీజీ వైద్య విద్యార్థు అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో వైద్యంలో విప్లతికమైన మార్పులు వస్తున్న సందర్భాలలో పాటించవలసిన, నియమ నిబంధనల గురించి పీజీ వైద్య విద్యార్థులకు ఎథిక్స్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో క్లుప్తంగా వివరించారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్యం చేసేటప్పుడు వైద్యం అందించేటప్పుడు ప్రతి ఒక్క యు.జి,పి.జి, వైద్య విద్యార్థి వైద్యంపై మంచి అవగాహన నైపుణ్యముతో పేద రోగులకు ప్రజలకు , మెరుగైన వైద్యం అందించవలసిందిగా, వైద్యం లో నియమ నిబంధనలు కూడా పాటిస్తూ ప్రజలకు మంచి వైద్యం అందించాలని సూచించారు. ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ పీజీ వైద్య విద్యార్థులకు వైద్యరంగంలో ఎథిక్స్, నియమ నిబంధనలు , అనుసరిస్తూ మెరుగైన వైద్యం అందించి ప్రజల దృష్టిలో 70, 80 సంవత్సరాలు వయస్సు వరకు గొప్ప వైద్యులుగా ఎదగాలని, ఎథిక్స్ కు విరుద్ధంగా పోకుండా మంచి వైద్యం అందించి, సంఘంలో గొప్ప వైద్యులుగా మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరీటి, అన్ని విభాగాల పీజీ వైద్య విద్యార్థులు, విభాగాధిపతులు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రసూతి వైద్యశాల డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.

## వైభవంగా పున్నమి గరుడసేవ- వాహనంపై శ్రీనివాసుడు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి పున్నమి గరుడ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం లో ప్రధాన అర్చకులు వేకువజామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం నిత్యకట్ల కైంకర్యాలు ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి కళ్యాణ మండపం లో 160 మంది దంపతులు పాల్గొనగా కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ఊంజల్ సేవ కనులపండుగగా నిర్వహించారు. రాత్రి పౌర్ణమి సందర్భంగా గ శ్రీనివాసమంగాపురంలో స్వామి వారు శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారం తో ఉభయదేవేరులతో కలిసి తనకు ప్రీతిపాత్రుడైన గరుడుడు పై పుర వీధుల్లో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అనేక మంది భక్తులు స్వామి వారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, సహాయ కార్యనిర్వహణాధికారి గోపినాథ్, ప్రధాన కంకణబట్టార్ బాలాజీ రంగాచార్యులు, సూపరింటెండెంట్ ముని చెంగల్రాయులు, తేనేపల్లి గురుస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్జిత ఇన్స్పెక్టర్ ధన శేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

